



చల్పాక అడవుల్లో మావోయిస్టుల మృతదేహాలు





భద్రు (ఫైల్)
జమున (ఫైల్)
దేవాల్ (ఫైల్)
మధు (ఫైల్)

ఏజెన్సీ అడవులు కాల్పుల మోతలతో దద్దరిల్లాయి. వారోత్సవాల వేళ మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. గ్రేహౌండ్స్ పోలీసులు - మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో మావోయిస్టు పార్టీకి తీరని నష్టం వాటిల్లింది. ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం చల్పాక - ఐలాపురం అటవీ ప్రాంతంలో ఆదివారం తెల్లవారుజామున గ్రేహౌండ్స్ పోలీసులు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందారు. మృతుల్లో ఇద్దరు అగ్ర నాయకులు, ఒక మహిళా మావోయిస్టు ఉన్నారు. సోమవారం నుంచి పీఎల్‌జీఏ వారోత్స వాలు జరగనున్న నేపథ్యంలో ఏడుగురు మావోయిస్టులు ఎన్‌కౌంటర్‌లో మృతి చెందడం పార్టీకి తీరని లోటుగా మారింది. సుమారు రెండు దశాబ్దాల పాటు స్తబ్దుగా ఉన్న ఏటూరునాగారం ఏజెన్సీలో ఒక్కసారి అలజడి నెలకొంది. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత ఆదివారం జరిగిన ఎన్‌కౌంటరే పెద్దది కావడం గమన్హారం. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టులు చనిపోవడం ఇదే మొదటిసారి.

- ములుగు/ఏటూరునాగారం రూరల్

నెత్తుటి బాకీ?!

వాజేడులో జంట హత్యలతో పోలీసుల్లో ప్రతీకారేచ్ఛ?

- చల్పాక - ఐలాపురం అడవుల్లో భారీ ఎన్‌కౌంటర్
- ఎదురుకాల్పుల్లో ఏడుగురు మావోయిస్టుల హతం
- వారోత్సవాల వేళ కలుసుకున్న భద్రు, మధు దళాలు
- తెల్లవారుజామున మట్టుబెట్టిన గ్రేహౌండ్స్ బలగాలు
- తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో అతిపెద్ద ఘటన
- మావోయిస్టులకు కోలుకోలేని ఎదురుదెబ్బ

ములుగు/ఏటూరునాగారం రూరల్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): ఏటూరునాగారం మండలం చెల్పాక-ఐలాపూర్ అడవుల్లో ఆదివారం తెల్లవారుజామున జరిగిన ఈ మారణహోమంతో పోలీసుల పగ కొంతమేరకు చల్లారిందా..? లేక ప్రతీకారం మిగిలే ఉందా..? అనే చర్చ జరుగుతోంది. వాజేడు మండల కేంద్రంలో పంచాయతీ కార్యదర్శి ఉయికె రమేష్, ఆయన సోదరుడు అర్జున్‌లను ఇన్‌ఫార్మర్‌ల నెపంతో నవంబరు 21న అర్ధరాత్రి మావోయిస్టులు గొడ్డళ్లతో నరికి, కత్తులతో పొడిచి హత్యచేశారు. ఈ సంఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనం కలిగించింది. భారీ నిఘా ఉన్న తెలంగాణ - ఛత్తీస్‌గడ్ సరిహద్దులో పోలీసు స్టేషన్‌కు కూతవేటు దూరంలో ఈ జంట హత్యలు జరగడంతో ప్రతీకారేచ్ఛతో రగిలిపోతున్న పోలీసులు మావోయిస్టుల వేటను ముమ్మరం చేశారు. సరిగ్గా పదిరోజులకు ఎన్‌కౌంటర్‌లో ఏకంగా ఏడుగురిని మట్టుబెట్టి పైచేయి సాధించారు.


మావోయిస్టు పార్టీకి ఎదురుదెబ్బ

ఏటూరునాగారం మండలం చల్పాక అడవిలో పోలకమ్మ వాగు సమీపంలో గల పొట్టిమెద ప్రాంతంలో ఆదివారం తెల్లవారుజామున 4 నుంచి 5 గంటల ప్రాంతంలో గ్రేహౌండ్స్ పోలీసులకు మావోయిస్టుల మధ్య భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. కూబింగ్ చేస్తున్న పోలీసులకు మావోయిస్టులు ఎదురు పడడంతో ఇరువురి మధ్య సుమారు 30నిమిషాల పాటు గాల్పులు జరిగినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ ఎదురుకాల్పుల్లో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందారు. మృతుల్లో ఇద్దరు అగ్రనాయకులు కాగా, ఒకరు మహిళ మావోయిస్టు మృతి చెందింది. మావోయిస్టు రాష్ట్ర కమిటీ సభ్యుడు, ఇల్లందు, నర్సంపేట ఏరియా కమిటీ కార్యదర్శి కుర్సం మంగు(35), అలియాస్ భద్రు అలియాస్ పాపన్న, భద్రుది ఛత్తీస్ఘడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా చేరామంగి గ్రామానికి చెందిన వాడు. ఏటూరునాగారం-మహదేవపూర్ డివిజనల్ కార్యదర్శి ఈగోలాపు మల్లయ్య(43) అలియాస్ మధు. ఇతడిది పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రాజాపూర్ గ్రామానికి చెందిన వ్యక్తి. ఛత్తీస్‌గడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా తంబెల్‌భట్టి గ్రామానికి చెందిన ఏరియా కమిటీ సభ్యుడు ముస్కోకి దేవాల్(22), ఛత్తీస్‌గడ్ రాష్ట్రం భైరంగ్రాం జిల్లాకు చెందిన ఏరియా కమిటీ సభ్యురాలు ముస్కోకి జమున(23), ఇంద్రావతి ఏరియాకు చెందిన పార్టీ సభ్యుడు జైసింగ్(25), బీజాపూర్ జిల్లా పాంపేడ్‌కు చెందిన కిషోర్(22), బీజాపూర్ జిల్లా ఊసురు పీఎస్ పరిధిలోని మాలంపేటకు

మిగతా 7వ పేజీలో...



ఏటూరునాగారం అడవుల్లోకి కూంబింగ్‌కు వెళుతున్న పోలీసు బలగాలు





కొయ్యూరు ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన అగ్రనేతలు నల్లా ఆదిరెడ్డి, ఎర్రంరెడ్డి సంతోష్‌రెడ్డి, శీలం నరేష్ చిత్రాలు (ఫైల్)

సంస్మరణం

నేటి నుంచి పీఎల్‌జీఏ వారోత్సవాలు

- కొయ్యూరు ఎన్‌కౌంటర్‌కు 25ఏళ్లు
- మావోయిస్టుల కదలికలపై పోలీసుల నజర్
- ఏటూరునాగారం ఎన్‌కౌంటర్‌తో ఉద్రిక్త పరిస్థితులు
- ఎన్‌కౌంటర్‌లు, ఇన్‌ఫార్మర్ల హత్యలతో నెత్తురోడుతున్న ఏజెన్సీ

పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పీఎల్‌జీఏ) వారోత్సవాల వేళ.. ఏజెన్సీలో అలజడి మొదలైంది. 1999 డిసెంబరు 2న అప్పటి కరీంనగర్ జిల్లా కొయ్యూరులో జరిగిన ఎన్‌కౌంటర్‌కు గుర్తుగా పురుడుపోసుకున్న పీఎల్‌జీఏ.. వారోత్సవాలకు సిద్ధమవుతున్న తరుణంలో ఏటూరునాగారం మండలంలో జరిగిన ఎన్‌కౌంటర్ ఆ పార్టీకి కోలుకోలేని దెబ్బతీసింది. కొన్ని రోజులుగా తెలంగాణలో పూర్వవైభవం కోసం తహతహలాడుతున్న మావోలు.. రాష్ట్రంలోకి ప్రవేశిస్తున్న క్రమంలో పోలీసులు నిఘాను పటిష్టం చేశారు. వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ వచ్చారు. ఈ నేపథ్యంలో 11 నెలలుగా ఏజెన్సీ ప్రాంతాల్లో పలు ఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ ఏడాది ములుగు జిల్లా సరిహద్దుల్లో నాలుగు ఎన్‌కౌంటర్‌లు చోటు చేసుకోగా, 15 మంది మావోయిస్టులు మృతి చెందడం ఆ పార్టీకి తీరని నష్టం కలిగించింది. కాగా, పీఎల్‌జీఏ వారోత్సవాల నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. తెలంగాణ - ఛత్తీస్‌గఢ్ సరిహద్దు అడవులను జల్లెడ పడుతున్నారు. దీంతో ఏజెన్సీలో ఏ క్షణాన ఏం జరుగుతుందో తెలియని భయాందోళన పరిస్థితులు నెలకొన్నాయి.

7

- ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్

తూకంలో మోసం చేస్తే చర్యలు తప్పవు

జిల్లా వ్యవసాయాధికారి విజయనిర్మల



గూడూరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న విజయనిర్మల

గూడూరు, డిసెంబర్1 (ఆంధ్రజ్యోతి) : రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యాన్ని విక్రయించే సమయంలో తూకంలో మోసాలకు పాల్పడితే నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయాధికారి విజయనిర్మల హెచ్చరించారు. గూడూరు మండలంలో ఆదివారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె ఆకస్మీకంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు మధ్య దళారుల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చి మద్దతు ధర పొందాలన్నారు. తహసీల్దార్ శ్వేత, మండల వ్యవసాయశాఖ అధికారి అబ్దుల్‌మాలిక్ ఉన్నారు.

మంత్రి సీతక్కకు రుణపడి ఉంటాం : కాంగ్రెస్

8

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు హుస్సేన్‌నాయక్

నెల్లికుదురు, డిసెంబర్ 1 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు రుచికరమైన భోజనం అందించాలని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్‌నాయక్ సూచించారు. నెల్లికుదురులోని కస్తూర్బాగాంధీ పాఠశాలను ఆదివారం ఆయన సందర్శించారు. తరగతి గదులను, మరుగుదొడ్లను, హాస్టల్ వసతులను పరిశీలించారు. మరుగుదొడ్ల నిర్వహణపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థినులతో మాట్లాడారు. సమస్యలు ఎదురైతే తన దృష్టికి తీసుకురావాలని, పాఠశాలకు తనవంతు సహాయసహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలరాజు, ఎంపీవో పద్మ పాల్గొన్నారు. అనంతరం మలిదశ ఉద్యమకారుడు పోలీస్ కిష్టయ్య వర్ధంతిని ముదిరాజ్ కులస్థుల ఆధ్వర్యంలో నిర్వహించారు. హుస్సేన్‌నాయక్ కిష్టయ్య చిత్రపటానికి పూల మాలవేసి, నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రమేష్‌బాబు, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు కక్కల అయిలయ్య, గుగులోత్ మదన్‌లాల్, నారబోయిన మల్లయ్య చందు రాజుకుమార్, వద్ది బానుప్రసాద్, సాయి, సంతోష్, రాస యాకిరెడ్డి పాల్గొన్నారు.

హాస్టళ్లలో సౌకర్యాలు కల్పించాలి

కేసముద్రం : ప్రభుత్వ హాస్టళ్లలోని సమస్యలను పరిష్కరించి, విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలని జాటోత్ హుస్సేన్‌నాయక్ అన్నారు. కేసముద్రం గిరిజన సంక్షేమ శాఖ బాలికల గురుకుల పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్టల్‌కు ప్రహరీలేదని, విద్యార్థులు నిద్రించేందుకు మంచాలు, డిజిటల్ క్లాస్ రూం, సిబ్బందికి క్వార్టర్స్‌లేరని తెలిపారు. ఆర్డీవో కృష్ణవేణి, ఇన్‌చార్జ్ తహసీల్దార్ ఎర్రయ్య, ఎంపీడీవో క్రాంతి, ప్రిన్సిపాల్ సుజాత ఉన్నారు. అంతకు ముందుకు కేసముద్రం విలేజిలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు పొదిల నర్సింహారెడ్డి ఇంట్లో హోమం, పూజా కార్యక్రమాలకు హుస్సేన్‌నాయక్ హాజరై పూజలు నిర్వహించారు.

గూడూరు : మండలంలోని ఏపూరులో గత రెండురోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన వాంకుడోతు రాంజ్యోతి కుటుంబాన్ని హుస్సేన్‌నాయక్ పరామర్శించారు. బీజేపీ నాయకులు వాంకుడోతు మోతీలాల్, దారావత్ శ్రీనివాస్, నాయిని ధర్మారెడ్డి, చెల్పూరి వెంకన్న, రాంబాబు, శ్రీనివాస్ పాల్గొన్నారు.



నెల్లికుదురులోని కస్తూర్బా పాఠశాలలో బియ్యాన్ని పరిశీలిస్తున్న హుస్సేన్‌నాయక్



సైన్స్‌ఫెయిర్‌లో సమావేశంలో మాట్లాడుతున్న అద్వైత్‌కుమార్ సింగ్

సుస్థిరాభివృద్ధికి నూతన ఆవిష్కర్తలు విద్యార్థులే..

- కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్
- ముగిసిన జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన

8



అంతర్జాతీయ బ్యాడ్మింటన్ పోటీలకు అంపైర్‌గా రాజేందర్

కేసముద్రం, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి) : అంతర్జాతీయ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపైర్‌గా కేసముద్రం స్టేషన్ జడ్పీ ఉన్నత పాఠశాల పీడీ కొమ్ము రాజేందర్ ఎంపికైనట్లు ఉమ్మడి జిల్లా బ్యాడ్మింటన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.రమేష్‌కుమార్, పి.రమేష్‌రెడ్డి ఆదివారం తెలిపారు. అస్సాం రాష్ట్రం గౌహతి నగరంలోని సరిసజాయ్ ఇండోర్స్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఈనెల 3వ తేదీ నుంచి 8 వరకు జరగబోయే యెనెక్స్ సన్ రైజ్ గౌహతి మాస్టర్స్ అంతర్జాతీయ బ్యాడ్మింటన్ పోటీలకు ఆయన అంపైర్‌గా వ్యవహరిస్తారని తెలిపారు. గతంలో ఆయన అనేక జాతీయ, అంతర్జాతీయ పోటీలతోపాటు ప్యారీస్ ఒలంపిక్స్‌లో అంపైర్‌గా వ్యవహరించారు. ఈ మేరకు పాఠశాల హెచ్ఎం బందెల రాజు, జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.జితేందర్‌రెడ్డి, ఉమ్మడి జిల్లా బాధ్యులు అభినందించారు.



ముదుపుగల్‌లోని కొనుగోలు కేంద్రంలో ధాన్యం రాశులు

'బోనస్' సంబురం

- సన్నవడ్లపై క్వింటాకు రూ.500 సర్కారు చెల్లింపు
- చిట్యాల రైతుకు రూ.2.58 లక్షలు
- రేపోని అన్నదాతకు రూ.1.30 లక్షలు
- ఊపందుకున్న ధాన్యం కొనుగోళ్లు
- ఆనందంలో జిల్లా కర్షకులు

మహబూబాబాద్ అగ్రికల్చర్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో వడ్లు పండించిన రైతుల మోముల్లో ఆనందం వెల్లివిరిస్తోంది. సన్నధాన్యం క్వింటాకు రూ.500 బోనస్ కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లిస్తోండడంతో కర్షకుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. మహబూబాబాద్ జిల్లాలో ఇప్పటి వరకు ఒక్క రైతుకు రూ.2.58 లక్షల వరకు బోనస్ అందుకోవడం విశేషం. ఇప్పుడిప్పుడే ధాన్యం కొనుగోళ్లు ఊపందుకుంటున్నాయి. శుక్రవారం నాటి వరకు 3,738 మంది రైతులకు చెందిన 19,287మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు జరుగగా, వాటి విలువ రూ.44.71 కోట్లు. అందులో 1,482 మంది రైతులకు రూ.17 కోట్ల చెల్లింపులు జరిగాయి. రూ.500బోనస్ ఆన్‌లైన్ చేసిన 454మంది రైతులకు రూ.12.37లక్షలు రైతుల ఖాతాల్లో జమ అయ్యాయి. ఇంకా 672 మందికి బోనస్ అందాల్సి ఉంది.

కొనుగోలు కేంద్రాలు ఇలా..

ఈ వానాకాల సీజన్‌లో ధాన్యం ఏ-గ్రేడ్ రూ.2,320 కాగా, కామన్ రకం రూ.2300లుగా ప్రభు త్వం ప్రకటించింది. జిల్లాలో ఐకేపీ 61, పీఏసీఎస్ 162, జీసీసీ 12, మెప్మా 01, డీహెచ్ఎస్‌వో 03 కేంద్రాలు ఏర్పాటు చేయడానికి జిల్లా పౌరసరఫరాల శాఖ ప్రతిపాదించగా.. 2.88 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించడానికి లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే 238 కేంద్రాలు ప్రారంభం కాగా, అందులో 149 కేంద్రాల్లో మాత్రమే ప్రస్తుతం కొనుగోళ్లు జరుగుతున్నాయి. ముఖ్యంగా ఐకేపీ ఆధ్వర్యంలో 1,104 మంది రైతులకు చెందిన 5,561 మెట్రిక్ టన్నులు వాటి విలువ రూ.12.89 కోట్లు. పీఏసీఎస్ ఆధ్వర్యంలో 2,462 మంది రైతులకు చెందిన 12,893 మెట్రిక్ టన్నుల ధాన్యం విలువ రూ.29.88 కోట్లు కొనుగోళ్లు జరిగాయి. అయితే ధాన్యంలో తేమశాతం అధికంగా ఉండడంతో కొనుగోళ్లు ఆలస్యంగా జరుగుతున్నాయి. కొంతమంది ముందుగా కోసుకున్న ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు విక్రయిస్తే ఆలస్యం జరుగుతుందని ప్రైవేట్ వ్యాపారుల వైపే మొగ్గు చూపుతున్నారు. దాంతో మహబూబాబాద్, కేసముద్రం మార్కెట్లలో ధాన్యం రాబడులు భారీగానే కొనసాగుతున్నాయి.

ఆన్‌లైన్‌లో నమోదైన వివరాలు..

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో 2,268 మంది రైతులకు చెందిన 11,237 మెట్రిక్ టన్నులు. వాటి విలువ రూ.26.05 కోట్లు నమోదు చేశారు. అందులో 1,482 మంది రైతులకు చెందిన 7,334 మెట్రిక్ టన్నులు రూ.17.00కోట్లు చెల్లింపులు జరిగాయి. ఇంకా 'ఆన్‌లైన్' చేసిన వాటిలో 786మంది రైతులకు 3,903మెట్రిక్ టన్నులకు రూ.9.04 కోట్లు (34.72 శా తం) చెల్లింపులు జరిగాయని జిల్లా పౌ రసరఫరాల శాఖ అధికారులు చెబుతున్నారు.

ఓపీఎంఎస్ ద్వారా చెల్లింపులు..

జిల్లాలో బోనస్ చెల్లింపులు డీఎస్‌వో ఆధ్వర్యంలో ఆన్‌లైన్ ప్రొక్యూర్‌మెంట్ మేనేజ్‌మెంట్ సిస్టం (ఓపీఎంఎస్) ద్వారా జరుగుతున్నాయి. ఇప్పటి వరకు 1,126 మంది రైతులకు రూ.2.83 కోట్లు ఆన్‌లైన్‌లో రైతుల వివరాలు నమోదు చేశారు. అందులో 454 మంది రైతులకు రూ.1.23 కోట్లు వారి ఖాతాల్లో జమ కాగా, ఇంకా 672 మంది రైతులకు రూ.1.59 కోట్లు వారి ఖాతాల్లో జమకావాల్సి ఉంది. అయితే ముందుగా రైతులకు ధాన్యం కొనుగోలు నగదు జమ

మిగతా 8వ పేజీలో...

ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవాలి

ఏ.ప్రేమ్‌కుమార్, డీఎస్‌వో



ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే వడ్లను రైతులు అమ్ముకోవాలి. తేమ, తాలు, మట్టి లేకుండా పూర్తిగా ఎండబెట్టి నాణ్యమైన ధాన్యం తీసుకువస్తే ప్రభుత్వ మద్దతు ధరతో పాటు క్వింటాకు రూ.500 చొప్పున బోనస్ లభిస్తుంది. కాబట్టి రైతులు దళారులకు అమ్ముకొని మోసపోవద్దు.

బోనస్‌తో పాటు రైతుబంధు విడుదల చేయాలి

రావుల వెంకటరంగారెడ్డి, రైతు, చిట్యాల పెద్దవంగర



నా పొలంలో 516 క్వింటాళ్ల ధాన్యం పండింది. దాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రానికి తరలించి,, విక్రయించా. అందుకు గాను 11.97లక్షలు రాగా, బోనస్‌గా రూ.2.58 లక్షలు వచ్చాయి. ప్రభుత్వం బోనస్ ఇవ్వడం సంతోషమే అయినా.. రైతుబంధు, పూర్తిస్థాయి రుణమాఫీని వర్తింప చేస్తే రైతులందరికీ మేలు జరుగుతుంది.

జడ్జిలు, లాయర్లకు సత్సంబంధాలు అవసరం

- అప్పుడే బాధితులకు న్యాయం జరుగుతుంది..
- ఏపీ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి సి. ప్రవీణ్‌కుమార్
- రెండో రోజు కొనసాగిన ఐఏఎల్ రాష్ట్ర మహాసభలు



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ప్రధాన న్యాయమూర్తి ప్రవీణ్‌కుమార్

కాజీపేట జంక్షన్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): న్యాయస్థానాల్లో న్యాయమూర్తులు, న్యాయవాదులకు మధ్య ఉన్న సత్సంబంధాలతోనే బాధితులకు సరైన న్యాయం జరుగుతుందని ఏపీ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి సి.ప్రవీణ్‌కుమార్ అభిప్రాయపడ్డారు. ఆదివారం హనుమకొండ హరిత కాకతీయ హోటల్‌లో జరుగుతున్న ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ (ఐఏఎల్) తెలంగాణ రాష్ట్ర మహాసభల్లో రెండో రోజు 'న్యాయమూర్తులు, న్యాయవాదుల సంబంధాలు - వృత్తిపరమైన నైతిక విలువలు' అనే అంశంపై జరిగిన సదస్సుకు ఐఏఎల్ జాతీయ ప్రధాన కార్యదర్శి బొమ్మగాని ప్రభాకర్ అధ్యక్షత వహించగా సి.ప్రవీణ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. న్యాయస్థానాల్లో నూతనంగా ప్రవేశించిన న్యాయవాదులకు సీనియర్ న్యాయవాదులు మార్గదర్శకం చేయాలని కోరారు. చట్టాలపై నూతనంగా వస్తున్న తీర్పులపై న్యాయవాదులు పట్టుసాధించి విషయ అవగాహన, వాదనా పటిమను పెంపొందించుకోవాలని ఉద్బోధించారు. చైతన్యవంతమైన, నిపుణత కలిగిన బార్ నుంచే ఉత్తమ జడ్జిలు పుట్టుకొస్తారని అన్నారు. వృత్తిలో ఏ విధంగా రాణించాలో సీనియర్ న్యాయవాదుల నుంచి జూనియర్ న్యాయవాదులు నేర్చుకోవాలన్నారు. కోర్టుల గౌరవాన్ని కాపాడే విధంగా న్యాయవాదులు ప్రవర్తించాలని, తద్వారా కోర్టులను ఆశ్రయించే బాధితులకు సకాలంలో న్యాయం అందుతుందని అన్నారు.

వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సీహెచ్.రమేష్‌బాబు మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరు తమ హక్కుల గురించే మాట్లాడుతున్నారే కానీ బాధ్యతలను విస్మరిస్తున్నారని అన్నారు. కేసుల విషయంలో న్యాయవాదులు వాయిదాలు కోరడం మానుకోవాలని, బాధితుల వైపు నిలబడాలని ఆయన సూచించారు. హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నిర్మలా గీతాంబ మాట్లాడుతూ.. న్యాయవాదులపై దాడులు ఆందోళనకరమని, న్యాయవ్యవస్థల విలువలను ప్రతీ ఒక్కరు గౌరవించాలన్నారు. న్యాయవాదులు రాజ్యాంగ హక్కుల పరిరక్షణలో సైనికులవంటి వారని అన్నారు. రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు దుస్సా జనార్దన్ మాట్లాడుతూ.. న్యాయవాదులకు రక్షణచట్టం అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో న్యాయవాదులపై దాడులను అరికట్టాలని, అందుకు తక్షణమే ప్రొటెక్షన్ యాక్ట్‌ను అమలులోకి తేవాలన్నారు.

రూ.10 లక్షలతో న్యాయవాదుల ఆరోగ్య బీమా పథకాన్ని అమలు చేయాలని, ప్రాక్టీస్ నిలిపివేసిన రిటైర్డ్ న్యాయవాదులకు రూ.6లక్షలు చెల్లించ డంతో పాటు నెలకు రూ.10వేల పెన్షన్ అందించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే న్యాయవాదుల సంక్షేమం కోసం ప్రభుత్వం యేటా రూ.15 కోట్ల కార్పస్‌ఫండ్ ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఝార్ఖండ్ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు రషీద్ న్యాయవాదుల సంక్షేమానికి ఆ రాష్ట్రంలో చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు.

ఈ మహాసభలో రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు దుస్సా జనార్దన్, ఐఏఎల్ రాష్ట్ర అధ్యక్షుడు పొట్ల మాధవరావు, ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు కేఎస్ సురేష్, ఝార్ఖండ్ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు రషీద్, సీనియర్ న్యాయవాదులు జి. విద్యాసాగర్‌రెడ్డి, ఎం.ఆదిరెడ్డి, భీమనాథం శ్రీనివాస్, ఆయిప్సో జాతీయ కార్యదర్శి కేవీఎల్ వరంగల్, జనగామ, ములుగు జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు తీగల జీవన్‌గౌడ్, వై.చంద్రరుషి, వినయ్‌కుమార్, ఐఏఎల్ రాష్ట్ర, జిల్లా నాయకులు కృష్ణారావు, జి. వెంకటేశ్వర్లు, మేరుగు సుభాష్, కొత్తపల్లి చిరంజీవి, వలీ ఉల్లాఖాద్రి తదితరులు పాల్గొన్నారు.


నిడిగొండ వద్ద చురుకుగా నిర్వహిస్తున్న రైల్వే అండర్ బ్రిడ్జి పనులు

చకచకా రైల్వే అండర్ బ్రిడ్జి

- మూడు గంటల పాటు రైళ్ల రాకపోకల నిలిపివేత
- పనుల్లో పాల్గొన్న 150 మంది రైల్వే సిబ్బంది

రఘునాథపల్లి, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): రైల్వే అండర్ బ్రిడ్జి పనులను యుద్ధ ప్రతిపాదికన నిర్వహించిన ఘటన మండలంలోని నిడిగొండ రైల్వే గేటు వద్ద ఆదివారం చోటు చేసుకుంది. రఘునాథపల్లి- జనగామ రైల్వే స్టేషన్ల మధ్య ఉన్న నిడిగొండ రైల్వే గేటును ఎత్తి వేయడానికి రైల్వే అండర్ బ్రిడ్జి మంజూరైన విషయం విదితమే. కాజీపేట -సికింద్రాబాద్ అప్ లైన్‌లో అండర్ బ్రిడ్జి పనులను చురుకుగా నిర్వహించేందుకు రైల్వే సిబ్బందితో పాటు కాంట్రాక్టు కార్మికులు పూనుకున్నారు. రఘునాథపల్లి-జనగామ రైల్వే స్టేషన్ల మధ్య మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు మూడు గంటల పాటు రైళ్ల రాకపోకలను నిలిపివేశారు. పనులలో నాలుగు హిటాచీలతోపాటు రెండు అతి పెద్ద సైజు క్రేన్‌లను ఉపయోగించి సుమారు 150 మంది రైల్వే సిబ్బంది మూడు గంటల పాటు యుద్ధ ప్రతిపాదికన పనులు నిర్వహించారు. భారీ క్రేన్లతో అతి పెద్ద సైజులో ఉన్న అండర్ బ్రిడ్జికి సంబంధించిన సెంట్రింగ్ సామగ్రిని విజయవంతంగా అమర్చారు. దీంతో నిడిగొండ నుంచి ఫతేషాపూర్, ఇబ్రహీంపూర్, మాదారం వెళ్లే ప్రయాణికులు మూడు గంటల పాటు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మరో మూడు రోజుల తర్వాత డౌన్ లైన్‌లో సైతం ఇదే తరహాలో సెంట్రింగ్ సామగ్రిని అమర్చనున్నట్లు రైల్వే సిబ్బంది తెలిపారు.

ఎన్‌కౌంటర్ బూటకం

సీపీఐ (ఎంఎల్) రాష్ట్ర కమిటీ కార్యదర్శి ప్రసాదన్న

ఏటూరునాగారం, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): ఏటూరునాగారం మండలం చల్పాక అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్ బూటకమని సీపీఐ (ఎంఎల్) రాష్ట్ర కమిటీ కార్యదర్శి ప్రసాదన్న ఆరోపించారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆదివారం జరిగిన ఈ ఎన్‌కౌంటర్ పూర్తిగా ప్రభుత్వ, పోలీసు యంత్రాంగం ఆధ్వర్యంలోనే జరిగిన ఒక ప్రణాళికాబద్ధమైన హత్య అని పేర్కొన్నారు. ఈ విధానాన్ని తమ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని తెలిపారు. ఈ హత్యాకాండలను ప్రభుత్వం మానుకోవాలని డిమాండ్ చేశారు.

విద్యా వ్యవస్థను నాశనం చేస్తున్న రేవంత్ సర్కారు

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రాకేష్‌రెడ్డి
- జిల్లాలో హాస్టల్ బాట చేపట్టిన గులాబీ శ్రేణులు


జాకారం గురుకులంలో బ్లీచింగ్ పౌడర్ చల్లుతున్న రాకేష్‌రెడ్డి, నాగజ్యోతి

ములుగు, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): అధికారంలోకి వచ్చి ఏడాదవుతున్నా విద్యాశాఖకు మంత్రిని ఏర్పాటుచేయలేని రేవంత్‌రెడ్డి సర్కారు విద్యావ్యవస్థను నాశనం చేస్తోందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏనుగుల రాకేష్‌రెడ్డి అన్నారు. ఆపార్టీ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి, కార్యకర్తలతో కలిసి ఆదివారం హాస్టల్ బాట కార్యక్రమాన్ని చేపట్టారు. జిల్లాలోని జాకారం సాంఘిక సంక్షేమ బాలుర గురుకులం, బండారుపల్లిలోని టీజీ బాలుర గురుకులం, చల్వాయిలోని సాంఘికసంక్షేమ వసతి గృహం, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలను సందర్శించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేయడంతోపాటు అపరిశుభ్రంగా ఉన్న పరిసరాలలో బ్లీచింగ్ పౌడర్ చల్లారు.

రాకేష్‌రెడ్డి మాట్లాడుతూ రేవంత్‌రెడ్డికి ఇకా ముఖ్యమంత్రి అయిన మురిపెం పోలేదని, పాలనపై పట్టు కోల్పోయి పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గురుకులాలను నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తోందని, అందుకే ఆహారం విషతుల్యమై పేద విద్యార్థులు ప్రాణాలు ప్రాణాలు కోల్పోతున్నా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని ఆరోపించారు. బడే నాగజ్యోతి మాట్లాడుతూ గిరిజన, ఆదివాసీ బిడ్డలు సొంత ఇంటిగా భావించే ఆశ్రమ పాఠశాలలను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు.

ఆదివాసీల జీవితాలు, కష్టాలను ప్రపంచానికి చూపించి మంత్రి అయిన సీతక్క గిరిజన బిడ్డలు హాస్టళ్లలో కష్టాలు పడుతుంటే పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్, బీఆర్ఎస్ ములుగు మండల అధ్యక్షుడు పాలెపు శ్రీనివాస్, నాయకులు జంపన్న, విజయ్ రాంనాయక్, కోగిల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ప్రతీ అంశంపై అవగాహన ఉండాలి

అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో


విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న లెనిన్ వత్సల్ టొప్పో

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు పాఠ్యాంశాలతో పాటు సమాజంలో నెలకొన్న పరిస్థితులపై కూడా అవగాహన కలిగి ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో అన్నారు. మహబూబాబాద్‌లోని మోడల్ స్కూల్‌లో ఆదివారం ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల నిర్వహణలో భాగంగా విద్యార్థులకు ప్రత్యామ్నాయ శక్తి వనరులు (రెన్యువబుల్ ఎనర్జీ రిసోర్స్)అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యపుస్తకాల్లోని పాఠ్యాంశాలే కాకుండా నిత్యజీవితంలో ఉపయోగపడే అంశాలపై కూడా అవగాహన కలిగిఉండాలని సూచించారు. తొలుత వ్యాసరచన పోటీలను జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో డీఈవో రవీందర్ రెడ్డి, ఏఎస్ఓ ఆజాద్ చంద్రశేఖర్, హెచ్ఎం వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఈ నెల 5న జరిగే బీసీ చలో ఢిల్లీకి తరలిరావాలి

బీసీ సంఘం ఇన్‌చార్జి ఆరెగంటి నాగరాజు

కేయూ క్యాంపస్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): బీసీల సమస్యల సాధనకు డిసెంబరు 5న ఢిల్లీలో జరిగే మహాధర్నాకు అందరూ తరలివచ్చి విజయవంతం చేయాలని బీసీ విద్యార్థి సంఘం కేయూ ఇన్‌చార్జి ఆరెగంటి నాగరాజు గౌడ్ పిలుపునిచ్చారు. ఆదివారం కేయూ మొదటి గేటు వద్ద చలో బీసీ.. చలో ఢిల్లీ.. పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాగరాజు గౌడ్ మాట్లాడుతూ.. బీసీల సమస్యల సాధనకు ఢిల్లీలో 5న మహాధర్నా, 6న అఖిలపక్ష పార్టీల సమావేశం జరుగుతుందని చెప్పారు. బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించకుండా కేంద్రం నిర్లక్ష్యం చేస్తోందని ధ్వజమెత్తారు. బీసీలపై బీజేపీకి ప్రేమలేదన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లతో బీసీలకు బీజేపీ అన్యాయం చేస్తోందని ఆరోపించారు. కేంద్రం బీసీ కుల గణన చేపట్టాలని డిమాండ్ చేశారు. చట్టసభల్లో అగ్రవర్ణాలదే పెత్తనం అని విమర్శించారు. బీసీలకు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలన్నారు.

మహిళ రిజర్వేషన్లలోనూ బీసీలకు సబ్‌కోటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీసీలపై క్రిమిలేయర్‌ను ఎత్తివేయాలని, బీసీలను అణగదొక్కే దుర్మార్గమైన చర్యలను విరమించుకోవాలని అన్నారు. బీసీలకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. జడ్జీల నియామకాల్లోనూ బీసీలకు అన్యాయం జరుగుతోందని వివరించారు. స్కాలర్లకు ఫెల్లోషిప్‌లు కోటా శాతాన్ని పెంచాలని అన్నారు. దేశంలోని బీసీ యువత మేల్కొని బీసీ జెండాతో కదిలిరావాలని అన్నారు. బీసీ సమస్యల సాధనకు కదిలిరావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కేయూ స్కాలర్లు బండి నాగరాజుగౌడ్, శ్రీకాంత్ యాదవ్, అభిరామ్, బొస్కె నాగరాజు, కేయూ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు సుధగాని మధుగౌడ్, వంశీ, శ్రీనివాస్, జగదీశ్, సన్నీ, మురళీ, రోహిత్, తరుణ్, వెంకటేశ్, శ్రీధర్, నితిన్, మహేశ్, శివాజీ, మహేందర్, పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాగరాజు, బీసీ విద్యార్థి నేతలు

మార్కెట్ పాలక మండలి ప్రమాణ స్వీకారం ఇంకెప్పుడు ?

ప్రభుత్వం జీవో వచ్చి నేటికి నెల రోజులు

మహబూబాబాద్ అగ్రికల్చర్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి) :మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ పాలకమండలిని ఎన్నుకుని సోమవారానికి నెలరోజులైనా ప్రమాణస్వీకారం చేయడం లేదు. సీట్లపై కూర్చోవడం లేదు. తీవ్ర జాప్యం జరుగుతోంది. ఈ ప్రమాణస్వీకారం చేయకపోవడానికి ప్రధాన కారణం.. దానికయ్యే ఖర్చునే ప్రధాన సమస్య అని తెలుస్తోంది.

మహబూబాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా సీరోలుకు చెందిన సుధాకర్, వైస్‌చైర్మన్‌గా మహబూబాబాద్ పట్టణానికి చెందిన మదన్‌గోపాల్ లోయతో పాటు కొంతమందిని సభ్యులుగా ప్రభుత్వం ఎంపిక చేసి, గత నవంబర్ 2న ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఎం.రఘునందన్‌రావు జీవో జారీ చేశారు. అయితే జీవో వచ్చిన వెంటనే సంతోషపడి ప్రమాణస్వీకారం చేయాల్సి ఉండగా, ఆలస్యం జరుగుతోంది. ప్రమాణస్వీకారోత్సవం రాష్ట్ర మంత్రులను పిలిపించి అట్టహాసంగా నిర్వహించాలని కొందరు భావిస్తున్నారు. ప్రమాణస్వీకారోత్సవానికి లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుంది. చైర్మన్ గిరిజన, రైతు కుటుంబానికి చెందిన వ్యక్తి కావడం చేత అతని వద్ద డబ్బులేదని మహబూబాబాద్ వ్యాపార వర్గాలను ప్రమాణ స్వీకారోత్సవానికి ఖర్చు చేయాలని డోర్నకల్‌కు చెందిన పలువురు నాయకులు కోరినట్లు తెలుస్తోంది. అయితే ఆ ఖర్చు అంతమొత్తంలో తాము భరించలేమని వ్యాపారవర్గాలు ససేమిరా అంటున్నట్లు తెలుస్తోంది. దీంతో ప్రమాణస్వీకారం చేయడానికి డోర్నకల్, మహబూబాబాద్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు వ్యాపారాల వర్గాలతో రాజీ కుదుర్చాడానికి ప్రయత్నాలు కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది.


మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్

కాగా, జిల్లాలోని తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి ఇటీవలే మంత్రి, ఎమ్మెల్యేలతో కలిసి భారీఎత్తున అట్టహాసంగా ప్రమాణస్వీకారోత్సవం చేశారు. కేసముద్రంలో మాత్రం చైర్మన్ గంటా సంజీవరెడ్డి ఆంగు ఆర్భాటం లేకుండా సాదాసీదాగా ప్రమాణస్వీకారం చేశారు. దానిని దృష్టిలో పెట్టుకుని మహబూబాబాద్ మార్కెట్ పాలక మండలి ప్రమాణ స్వీకారాన్ని రాష్ట్ర మంత్రులను పిలిపించి, ఘనంగా చేయాలని భావిస్తున్నారు. కనీసం ఈనెలలోనైనా ప్రమాణ స్వీకారం చేస్తారా! అనేది రైతులు వేచి చూస్తున్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

మహబూబాబాద్ కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్


విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

మహబూబాబాద్, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి) : మానుకోట పట్టణంలోని గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల, వసతి గృహంలో శనివారం రాత్రి కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ తనిఖీ చేశారు. హాస్టల్‌లోని డైనింగ్ హాల్, కిచెన్‌షెడ్, స్టడీ రూమ్స్, టాయిలెట్స్‌ను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న వసతులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసతిగృహానికి నిరంతరం విద్యుత్ సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. భోజనం సిద్ధం చేసే నిత్యావసర వస్తువుల స్టోర్ రూమ్‌ను, వంటశాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. విద్యార్థులను, సిబ్బందిని నిరంతరం పర్యవేక్షిస్తుండాలని పేర్కొన్నారు. అనంతరం వసతి గృహంలోని సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. క్రిమికీటకాలు, విష సర్పాలు రాకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు.

గిరిజన బాలికల వసతిగృహం తనిఖీ

కురవి : కురవిలోని ఎస్టీ బాలికల హాస్టల్‌ను కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ తనిఖీ చేశారు. విద్యార్థుల స్టడీ అవర్‌ను పరిశీలించి, సరుకుల నిల్వలను పరిశీలించారు. వార్డెన్ సునీతను పలు సూచనలు చేశారు.

టీచర్లకు ఇచ్చిన హామీలు నేరవేర్చాలి

ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

కురవి, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో తక్షణమే అమలు చేయాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం కురవిలో మహబూబ్‌ఆలీ ప్రాంగణంలో టీఎస్‌యూటీఎఫ్ 5వ జిల్లా మహాసభల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ఈ కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న బిల్లులన్నీ విడుదల చేస్తామని హామీ ఇచ్చినప్పటికి లక్షలాది రూపాయలు పెండింగ్‌లో ఉన్నాయని, వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎస్‌ను రద్దు చేస్తామని మ్యానిఫెస్టోలో పెట్టి ఇప్పటి వరకు రద్దు చేయలేదని విమర్శించారు. 317 జీవో ద్వార స్థానికత కోల్పోయిన వారికి న్యాయం చేయాలన్నారు. ఏకీకృత సర్వీస్ రూల్స్ కల్పిస్తూ సూపర్‌వైజర్ పోస్టులను నియామకం చేయాలని, డిప్యూటీ డీఈవో, ఎంఈవో పోస్టులను భర్తీ చేయాలన్నారు. ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధికి ఎన్నో పోరాటాలు చేసిన ఘనత యూటీఎఫ్‌దేనన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి, రాష్ట్ర కార్యదర్శులు మల్లారెడ్డి, సోమశేఖర్, రాష్ట్ర ఆడిట్ కన్వీనర్ అవారి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శి యాకూబ్, కార్యదర్శులు నామ వెంకటేశ్వర్లు, జనార్దనాచారి, మంజుల, హరినాయక్, మంగయ్య, ఆడిట్ కమిటీ కన్వీనర్ వివేక్, ఉపాధ్యక్షులు రమేష్, స్వప్న, నాయకులు పాల్గొన్నారు.

అలుముకున్న ముసురు


చిన్నగూడూరులో కొనుగోలు కేంద్రంలోని ధాన్యం రాశులపై టార్పాలిన్లు కప్పుకున్న రైతులు

మహబూబాబాద్ అగ్రికల్చర్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి) : ఫెంగల్ తుఫాన్ కారణంగా మహబూబాబాద్ జిల్లాలోని పలు మండలాల్లో ఆదివారం తేలికపాటి జల్లులు కురిశాయి. మహబూబాబాద్, కేసముద్రం, డోర్నకల్, చిన్నగూడూరు, దంతాలపల్లి, గంగారం, గూడూరు, ఇనుగుర్తి, కొత్తగూడ, నెల్లికుదురు, పెద్దవంగర తొర్రూరు మండలాల్లో మధ్యాహ్నం నుంచి పలుమార్లు జల్లులు కురిశాయి. ధాన్యం కొనుగోలు కేంద్రాలు, వరి కల్లాల వద్ద ఉన్న ధాన్యం రాశులపై రైతులు ముందు జాగ్రత్త చర్యలుగా టార్పాలిన్‌లు కప్పుకున్నారు. ఆకాశంలో దట్టమైన మబ్బులు ఉండడంతో భారీ వర్షం పడే సూచనలు కన్పిస్తున్నాయి. భారీ వర్షం పడితే రైతులు నష్టపోయే అవకాశాలు ఉన్నాయి.

కరాటే పోటీల్లో బంగారు పతకాలు


ఓవరాల్ చాంపియన్ షిప్ కప్‌తో విద్యార్థులు

వరంగల్ ఎడ్యుకేషన్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): జాతీయ స్థాయి కరాటే పోటీల్లో మేధా కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు బంగారు పతకాలు సాధించారు. ఆదివారం హనుమకొండలోని జకారియా ఫంక్షన్‌హాల్‌లో బీఎంఆర్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో స్కూల్ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి 8 బంగారు పతకాలు సాధించారు.

పాఠశాల నుంచి వివిధ విభాగాల్లో మొత్తం 17 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొనగా 8 మంది విద్యార్థులు గెలుపొంది బంగారు పతకాలు సాధించగా, మరో ముగ్గురికి వెండి పతకాలు, ఆరుగురు కాంస్య పతకాలు సాధించి ఓవరాల్ చాంపియన్‌షిప్‌ను సాధిం చారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ వి. మధుకర్‌రెడ్డితో పాటు సీనియర్ కరాటే కోచ్ ఐ.రామ్మోహన్‌రెడ్డితో, ఉపాధ్యాయ బృందం చాంపియన్‌షిప్ సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

రైలెక్కిన జేసీబీలు

నెక్కొండలో ఆసక్తిగా తిలకించిన ప్రజలు

నెక్కొండ, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి) : కాజీపేట వైపు నుంచి విజయవాడ వైపు జేసీబీలతో వెళుతున్న గూడ్స్ రైలు ఆదివారం నెక్కొండలో కొద్ది సమయం నిలిచింది. రైల్వే స్టేషన్‌లో నిలిచిన ఈ రైలు స్టేషన్ గుమ్మానికి పసుపు పారాణి కట్టినట్లు తలపించడంతో పలువురు ఆసక్తిగా తిలకించారు.


జేసీబీలతో వెళుతున్న గూడ్స్ రైళ్లు నెక్కొండ స్టేషన్‌లో నిలువడంతో తిలకించిన ప్రజలు

ప్రజాపాలన ఇంటింటికీ చేరేలా

హైదరాబాద్‌లో విజయోత్సవం

- జీహెచ్‌ఎంసీలోని ముఖ్య నేతలకు పొన్నం దిశానిర్దేశం
- జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యం: దీపాదాస్ మున్షీ

హైదరాబాద్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ఇంటింటికీ తెలిసేలా ప్రజాపాలన విజయోత్సవాన్ని నిర్వహించాలని జీహెచ్‌ఎంసీ పరిధిలోని నేతలకు హైదరాబాద్ ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ దిశానిర్దేశం చేశారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. జీహెచ్‌ఎంసీ పరిధిలోని ముఖ్యనేతలతో హైదరాబాద్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో ఆదివారం పొన్నం సమావేశమయ్యారు. ఏఐసీసీ ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, శ్రీగణేశ్, ఎమ్మెల్సీలు అమీర్‌అలీ ఖాన్, ఎంఎస్ ప్రభాకర్, 23 మంది కార్పొరేటర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ.. విజయోత్సవాల్లో భాగంగా 7వ తేదీన డివిజన్ స్థాయిలో మహిళలు, సంక్షేమ పథకాల లబ్ధిదారులతో నేతలు సమావేశం కావాలన్నారు. 8న అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. 9న సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ, ట్యాంక్‌బండ్‌పై జరిగే ర్యాలీకి పెద్ద ఎత్తున జనసమీకరణ చేపట్టాలని సూచించారు. దీపాదాస్ మున్షీ మాట్లాడుతూ.. జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో విజయం కోసం పార్టీని బలోపేతం చేయాలని, ప్రభుత్వ విజయాలను, పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నేతలకు సూచించారు. మహేశ్ గౌడ్ మాట్లాడుతూ.. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ విజయాలను వివరించాలని చెప్పారు. జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో సత్తా చాటాలంటే కార్పొరేటర్లంతా శ్రమించాలని దిశానిర్దేశం చేశారు.

ఎవరినీ బలవంతంగా తరలించం: సీతక్క

దోమలపెంట, శ్రీశైలం, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): నల్లమల ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తనవంతుగా సహకరిస్తానని మంత్రి సీతక్క తెలిపారు. పునరావాసం ఇష్టం లేనివారు అటవీ ప్రాంతంలోనే ఉండొచ్చని, వారికీ అన్ని విధాలా సహకరిస్తామని, ఎవరినీ బలవంతంగా తరలించేది లేదని స్పష్టం చేశారు. అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణతో కలిసి నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలంలోని నల్లమల అటవీ ప్రాంత గ్రామాలైన వటువర్లపల్లి, సార్లపల్లి, కుడిచింతలబావి గ్రామాల్లో ఆమె పర్యటించారు. సీబీఎం ట్రస్టు చైర్మన్, అమ్రాబాద్ మాజీ జడ్పీటీసీ సభ్యురాలు అనురాధ ఆధ్వర్యంలో 400 మంది చెంచులకు దుప్పట్లు పంచారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అటవీశాఖ చేపట్టనున్న పునరావాస గ్రామాల తరలింపు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ఇక్కడి నుంచి స్వచ్ఛందంగా మైదాన ప్రాంతాలకు వెళ్లేవారికి సహకరించాలని అధికారులకు సూచించారు. కాగా, శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి, అమ్మవార్లను మంత్రి సీతక్క దర్శించుకున్నారు. మంత్రికి ఆలయ అధికారులు, అర్చకులు స్వాగతం పలికారు. దర్శనానంతరం మంత్రికి పండితులు వేదాశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలను స్వామి, అమ్మవార్ల చిత్రపటాన్ని అందజేశారు.

బీఆర్‌ఎస్ నేతలకు నిద్ర పట్టట్లేదు: జూపల్లి

- పాలమూరు ప్రజలకు కేసీఆర్ మోసం: యెన్నం

హైదరాబాద్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): మహబూబ్‌నగర్‌లో జరిగిన రైతు పండగ సభ విజయవంతం కావడంతో బీఆర్‌ఎస్ నేతలకు నిద్ర పట్టట్లేదని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం గాంధీభవన్‌లో మీడియా సమావేశంలో పార్టీ ఎమ్మెల్యేలు అనిరుధ్‌రెడ్డి, యెన్నం శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి మంత్రి మాట్లాడారు. ఉమ్మడి పాలమూరు జిల్లా అభివృద్ధికి ఏటా రూ.20 వేల కోట్లు కేటాయిస్తానన్న సీఎం రేవంత్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పాలమూరు జిల్లా రైతన్నల సాగు నీటి కష్టాలను బీఆర్‌ఎస్ ప్రభుత్వం తీర్చలేక పోయిందని, జిల్లా సాగునీటి ప్రాజెక్టులకు అవసరమైన నిధులను సీఎం కేటాయిస్తున్నారని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ బీఆర్‌ఎస్‌కు ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. యెన్నం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. రైతు పండగ సభకు లక్షలాదిగా రైతులు తరలివచ్చి.. సీఎం రేవంత్‌ను ఆశీర్వదించారన్నారు. పాలమూరు ప్రజలను మాజీ కేసీఆర్ మోసం చేశాడని ఆరోపించారు.

లగచర్ల పారిశ్రామిక పార్కుపై సర్కారు దూకుడు!

(మొదటిపేజీ తరువాయి)

గ్రామాల్లో 182.31 ఎకరాలు సేకరించనున్నట్లుగా ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. దీంట్లో లగచర్లలో 110.32 ఎకరాలు, పోలేపల్లిలో 71.39 ఎకరాలున్నాయి. 2 నోటిఫికేషన్ల ద్వారా లగచర్ల, హకీంపేట్, పోలేపల్లి పరిధిలో మొత్తం 826.25 ఎకరాలు సేకరించనున్నారు. ఇంతకుముందు ఫార్మా విలేజ్‌లను ప్రతిపాదించిన లగచర్ల, హకీంపేట్, పోలేపల్లి రెవెన్యూ గ్రామాల పరిధిలోనే ఈ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఫార్మా విలేజ్‌ల ఏర్పాటు తీవ్ర వివాదాస్పదమైన నేపథ్యంలో.. వాటిని ప్రభుత్వం ఉపసంహరించుకున్న విషయం తెలిసిందే. వాటి స్థానంలో, పారిశ్రామిక పార్కు నిర్మాణం ప్రతిపాదనను తాజాగా ముందుకు తెచ్చింది. మల్టీపర్పస్ ఇండస్ట్రియల్ పార్క్‌కు సేకరించనున్న భూములకు సంబంధించిన సర్వే నెంబర్లు, రైతుల పేర్లు, భూవిస్తీర్ణం తదితర వివరాలను నోటిఫికేషన్లలో పేర్కొన్నారు. భూసేకరణకు సంబంధించిన అధికారిక ప్లాన్‌ను రైతులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో చూడవచ్చని తెలిపారు. నోటిఫికేషన్‌లో ఉన్న సర్వే నంబర్లలో ఏ భూమిలోకైనా ప్రవేశించి.. భూమిని సర్వే చేసి లెవెల్స్ తీసుకునేందుకు, బోరు వేయడం వంటి పనులు చేపట్టేందుకు తాండూరు సబ్ కలెక్టర్‌కు ప్రభుత్వం అధికారం కట్టబెట్టింది. నోటిఫికేషన్ జారీచేసిన నాటి నుంచి ఆ భూములపై ఎలాంటి లావాదేవీలకు అవకాశం లేదని.. అమ్మకాలు, కొనుగోళ్లు చేయరాదని, బ్యాంకుల్లో అప్పులు తీసుకోరాదని స్పష్టం చేశారు. భూసేకరణ, నష్టపరిహారం విషయంలో అభ్యంతరాలు ఉంటే.. నోటిఫికేషన్ విడుదలైన 60 రోజుల్లోగా రైతులు కలెక్టర్ దృష్టికి తేవాలని పేర్కొన్నారు.

25 వేల మందికి ఉద్యోగావకాశాలు

మల్టీపర్పస్ ఇండస్ట్రియల్ పార్కును ఏర్పాటు చేయటం ద్వారా దుద్యాల మండలంలోని లగచర్ల, పోలేపల్లి, హకీంపేట తదితర గ్రామాల నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని సీఎం రేవంత్ పట్టుదలతో ఉన్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. టెక్స్‌టైల్ వంటి పరిశ్రమలు ఏర్పాటుచేసి కనీసం 25 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని సీఎం భావిస్తున్నట్లు ఆ వర్గాలు వెల్లడించాయి. కొడంగల్ నియోజకవర్గంలో పరిశ్రమల ఏర్పాటును ఎవరైనా అడ్డుకునే ప్రయత్నం చేస్తే వారిపై ప్రభుత్వం దూకుడుగానే వ్యవహరించనున్నట్లు తెలుస్తోంది. కాగా, మల్టీపర్పస్ ఇండస్ట్రియల్ పార్క్‌కు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిం చే బాధ్యతను ప్రభుత్వం.. తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పనా సంస్థ(టీజీఐఐసీ)కు అప్పగించింది. భూసేకరణ ప్రక్రియ అనంతరం భూ ముల్లో మౌలిక సదుపాయాలు కల్పించే పనులు చేపడతారు. భూములు కోల్పోనున్న వారికి నష్ట పరిహారంతోపాటు ఉపాధి, పునరావాసం కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది. సాధారణంగా భూసేకరణలో నిర్వాసితులకు నష్టపరిహారం, 125 గజాల నివాస స్థలం, కుటుంబంలో ఒకరికి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగం వంటివి ఇస్తుంటారు. దుద్యాల మండలంలో నిర్మించనున్న మల్టీపర్పస్ ఇండస్ట్రియల్ పార్క్‌లో భూములు కోలోయే రైతులకు ప్రభుత్వం ఏ విధమైన పరిహారం, పునరావాసం కల్పించనుందనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది.

నేడు కోర్టుల ముందుకు పిటిషన్లు

వికారాబాద్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): లగచర్ల ఘటనలో వివిధ పక్షాలు దాఖలు చేసిన పిటిషన్లు సోమవారం కోర్టుల ముందుకు రానున్నాయి. ప్రధాన నిందితుడిగా ఉన్న మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని తమ కస్టడీకి ఇవ్వాలంటూ పోలీసులు కొడంగల్ జేఎఫ్‌ఎంసీలో వేసిన పిటిషన్‌పై నిర్ణయం వెలువడే అవకాశముంది. ఆయన బెయిల్ పిటిషన్ వికారాబాద్ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి కోర్టు ముందు విచారణకు రానుంది. రైతులకు బెయిల్ ఇవ్వాలని కోరుతూ బీఆర్‌ఎస్ లీగల్ సెల్ న్యాయవాదులు వేసిన పిటిషన్లు కూడా జిల్లా కోర్టు ముందుకు రానున్నాయి.

విద్యలో నైపుణ్యాలకు పెద్దపీట!

ప్రపంచ అవసరాలకు పనికొచ్చేలా విద్యార్థులకు సాంకేతిక విద్య

- స్కిల్ యూనివర్సిటీ, ఏటీసీలు.. నైపుణ్యాభివృద్ధి కోసం శిక్షణలు
- పూర్తిగా బోధనపైనే దృష్టిపెట్టేలా టీచర్ల సమస్యలను పరిష్కరించాం
- 11,062 టీచర్ పోస్టుల భర్తీ చేశాం..
- సీఎంఆర్‌ఎఫ్ సాయం రూ.830 కోట్లు.. ఒక్క ఏడాదిలోనే... ఇదో రికార్డు
- ముఖ్యమంత్రి కార్యాలయం వెల్లడి



హైదరాబాద్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): నాణ్యమైన విద్యా బోధనకు అవసరమైన అన్ని చర్యలను ప్రభుత్వం తీసుకుంటోందని ముఖ్యమంత్రి కార్యాలయం వెల్లడించింది. విద్యారంగంలో గత ఆరు దశాబ్దాల్లో ఎన్నడూ లేని విప్లవాత్మకమైన చర్యలను చేపట్టినట్లు ఓ ప్రకటనలో పేర్కొంది. ప్రపంచ అవసరాలను తీర్చే నైపుణ్యాలను విద్యార్థులు ఒడిసిపట్టేలా సాంకేతిక విద్యకు కొత్త మెరుగులు దిద్దుతోందని ప్రకటనలో పేర్కొంది. ఉపాధ్యాయులు పూర్తిగా బోధనపైనే దృష్టిపెట్టేలా వారి సమస్యలను పరిష్కరించినట్లు ప్రకటించింది. ఈ ఏడాది బడ్జెట్‌లో విద్యాశాఖకు రూ.21,292 కోట్లను ప్రభుత్వం కేటాయించిందని, ఇది నిరుటి బడ్జెట్ కన్నా రూ.2,119 కోట్లు ఎక్కువ అని పేర్కొంది.. పాఠశాలల సమస్యలను పరిష్కరించడానికి అమ్మ ఆదర్శ కమిటీలను ఏర్పాటు చేశామని, ఈ కమిటీల ఆధ్వర్యంలో పాఠశాలలు తెరిచే నాటికి బల్లలు, కుర్చీలు, తలుపుల మరమ్మతులు.. మూత్రశాలలు, మరుగుదొడ్ల నిర్మాణం, తరగతి గదుల విద్యుదీకరణ, సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు జరిగిందని వెల్లడించింది. ఇందుకు రూ.1,100 కోట్లు ఖర్చు చేసినట్లు గుర్తుచేశారు. ఏళ్ల తరబడి పాఠశాలల్లో పారిశుద్ధ్య నిర్వహణను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, బడుల్లో పారిశుద్ధ్య నిర్వహణ, పచ్చదనం పెంపు.. మొక్కల సంరక్షణకు సింగరేణి కంపెనీ సామాజిక బాధ్యత (సీఎస్‌ఆర్) కింద రూ.136 కోట్లు కేటాయించినట్లు సీఎంవో వివరించింది. రెండు దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల పదోన్నతులను పూర్తి చేశామని, సుమారు 21,419 మందికి పదోన్నతులు లభించాయని తెలిపింది. నిబంధనలకు అనుగుణంగా 37,406 మంది ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులను, 2,757 మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల బదిలీలను చేసినట్లు వెల్లడించింది. 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ చేసినట్లు పేర్కొంది. ఏటా రెండుసార్లు టెట్ నిర్వహిస్తున్నామని, అన్ని మండలాలకు మండల విద్యాధికారులను నియమించినట్లు వెల్లడించింది. పేద పిల్లలకు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో నాణ్యమైన విద్య అందించడానికి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ స్కూల్స్‌కు శ్రీకారం చుట్టినట్లు తెలిపింది. ఆధునిక ప్రపంచ అవసరాలు, ప్రపంచంలోని పారిశ్రామిక అవసరాలకు అవసరమైన నైపుణ్యాలను అందిపుచ్చుకునేలా తెలంగాణ బిడ్డలకు నైపుణ్య విద్యను అందించాలనే సంకల్పంతో పురాతన కోర్సులు, సర్టిఫికెట్లకే పరిమితమైన 65 ఐటీఐలను రూ.2,106 కోట్ల వ్యయంతో ఆధునిక సాంకేతిక కేంద్రాలుగా (ఏటీసీ) మార్చినట్లు వెల్లడించింది. అకడమిక్ కోర్సులు.. పరిశ్రమల అవసరాల మధ్య అంతరాన్ని పూడ్చడానికి యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ప్రారంభించినట్లు వివరించింది. యువత ఆధునిక నైపుణ్యాలు నేర్చుకొని ప్రపంచంలోని ఏ దేశంలోనైనా ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకునేలా ఈ స్కిల్ యూనివర్సిటీ, ఏటీసీలను తీర్చిదిద్దుతున్నట్లు చెప్పింది. పాఠశాలల్లోకి డ్రగ్స్ ప్రవేశించకుండా ప్రహరీ క్లబ్‌లను ఏర్పాటు చేసినట్లు వెల్లడించింది.

సీఎంఆర్‌ఎఫ్ సాయం రూ.830 కోట్లు!

ముఖ్యమంత్రి సహాయనిధి అమలులో రాష్ట్ర ప్రభుత్వం కొత్త రికార్డును నెలకొల్పింది. ఏడాదిలోనే సీఎంఆర్‌ఎఫ్ కింద దాదాపు రూ.830 కోట్లను విడుదల చేసింది. దీనిద్వారా దాదాపు 1,66,000 పేద, మధ్యతరగతి కుటుంబాలు లబ్ధి పొందాయి. గత ప్రభుత్వం ఐదేళ్లలో సీఎం సహాయనిధి కింద రూ.2400 కోట్ల సాయాన్నే అందించింది. మూగ, చెవుడు సమస్యలతో జన్మించే పిల్లలకు 6 ఏళ్లలోపు శస్త్రచికిత్సలు చేయిస్తే వారికి మాటలు రావడంతో పాటు చెవులు వినపడే అవకాశముంటుంది. ఈ విషయాన్ని తొలి సమీక్షలోనే వైద్యారోగ్య శాఖ.. సీఎం దృష్టికి తీసుకెళ్లింది. స్పందించిన సీఎం ఎంత ఖర్చయినా అలాంటి పిల్లలకు చికిత్సలు చేయాలని ఆదేశించారు. ఈ ఏడాదిలో ఇప్పటివరకు సుమారు 87 మంది పిల్లలకు ఎల్‌వోసీలను ప్రభుత్వం మంజూరు చేసింది.

ఆన్‌లైన్ ట్రేడింగ్ పేరుతో

రూ.8.14 కోట్ల మోసం

- బంజారాహిల్స్ బాధితుడి నుంచి కాజేసిన మోసగాళ్లు
- రాజస్థాన్‌లో ఇద్దరి అరెస్టు

హైదరాబాద్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): ఆన్‌లైన్ ట్రేడింగ్ మోసంలో కీలకపాత్ర వహించిన ఇద్దరిని రాజస్థాన్‌లో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు అరెస్టు చేశారు. ట్రేడింగ్ పేరిట హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌కు చెందిన ఓ బాధితుడి నుంచి ఈ ముఠా రూ.8.14 కోట్లు కాజేసింది. అయితే ఈ ముఠా సూత్రధారి శ్రవణ్ కుమార్‌ను ఇటీవలే అరెస్టు చేశామని, అతనికి పలు బ్యాంకులకు సంబంధించిన కరెంట్ అకౌంట్ ఖాతాలు ఇచ్చి వాటిలోకి వచ్చిన డబ్బును ఇతర ఖాతాలకు మళ్లించడంలో కీలకపాత్ర పోషించిన ఉదయ్‌పూర్‌కు చెందిన రాహుల్ డాంగీ, రాహుల్ బోయ్‌ను అరెస్టు చేసినట్లు సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్ తెలిపారు. వీరిద్దరినీ ట్రాన్సిట్ వారంట్‌పై హైదరాబాద్‌కు తీసుకొచ్చినట్లు చెప్పారు. రాహుల్ డాంగీ.. శ్రీ సన్వారియా ఫర్నీచర్స్ పేరిట కరెంట్ అకౌంట్ ఖాతాను నిర్వహిస్తున్నాడని, ఇందులోకి ట్రేడింగ్ ద్వారా తాము టార్గెట్ చేసిన వ్యక్తుల నుంచి డబ్బు ట్రాన్స్‌ఫర్ చేస్తారని, బంజారాహిల్స్ బాధితుడికి సంబంధించిన రూ.75లక్షలు ఈ ఖాతాకు బదిలీ అయినట్లు శిఖా గోయల్ చెప్పారు. వెంటనే రాహుల్ ఆ డబ్బును 25 ఖాతాలకు మళ్లించినట్లు తెలిపారు. అలాగే రాహుల్ బోయ్ 5 ఖాతాలను నిందితులకు ఇచ్చాడని, వీటిలోని రెండు ఖాతాలకు బంజారాహిల్స్ బాధితుడి నుంచి మిగతా డబ్బు బదిలీ అయినట్లు చెప్పారు. మోసగాళ్లు వాట్సాప్ ఇతర సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్ ద్వారా ట్రేడింగ్ టిప్స్ ఇచ్చి ముందు డబ్బు వచ్చేలా చేస్తారని, తర్వాత తాము అనుకున్న మొత్తాన్ని కొట్టేసి ఫోన్లు స్విచాఫ్ చేస్తారన్నారు. ఇలాంటి మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శిఖా గోయల్ సూచించారు.

సంస్మ'రణం'

- నేటి నుంచి పీఎల్‌జీఏ వారోత్సవాలు
- కొయ్యూరు ఎన్‌కౌంటర్‌కు 25ఏళ్లు
- పీఎల్‌జీఏ వారోత్సవాల్లో మావోల కదలికలపై ఖాకీల నజర్

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్)

పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పీఎల్‌జీఏ) 24ఏళ్ల వారోత్సవాలకు సన్నద్ధమవుతున్న మావోయిస్టులకు ఏడుగురి ఎన్‌కౌంటర్ భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఏటూరునాగారం ఎన్‌కౌంటర్ ఓరుగల్లువాసులను ఉలిక్కి పడేలా చేసింది. 1999 డిసెంబరు 2న అప్పటి కరీంనగర్ జిల్లా కొయ్యూరులో జరిగిన భారీ ఎన్‌కౌంటర్ పీపుల్స్‌వార్ ఉద్యమంలో ఓ నెత్తుటి జ్ఞాపకం. 25 ఏళ్ల కిందట ఈ ఎన్‌కౌంటర్‌లో కీలకమైన ముగ్గురు కీలక నేతలు మృతి చెందారు. ఆ మరుసటి ఏడాదే వీరి జ్ఞాపకార్థం పీపుల్ గెరిల్లా ఆర్మీ (పీజీఏ)ని ఏర్పాటు చేసింది. ప్రతీ ఏటా వారోత్సవాలను నిర్వహిస్తోంది. సోమవారం నుంచి భారీగా పీఎల్‌జీఏ వారోత్సవాలకు ఏర్పాట్లు చేస్తుండగా జరిగిన ఎన్‌కౌంటర్‌తో ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది.

ఏజెన్సీలో నెత్తుటేరులు

తెలంగాణలో మళ్లీ పుంజుకునేందుకు మావోయిస్టులు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు. కరోనాతో తీవ్రంగా నష్టపోయిన మావోయిస్టులు తిరిగి తెలంగాణలో ఎంట్రీ ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. మహారాష్ట్ర, చత్తీ‌స్‌గఢ్ రాష్ట్రాలకు సరిహద్దులో ఉన్న భూపాలపల్లి, ములుగు జిల్లాల ద్వారా ఓరుగల్లులో పూర్వవైభవం కోసం వ్యూహాలు అమలు చేస్తోంది. అయితే తెలంగాణలోకి ఎంట్రీకి ఈ రెండు జిల్లాలే కీలకం కావటంతో గోదావరి దాటేందుకు విఫలయత్నం చేస్తున్నారు. ఇటీవల కాలంలో దండకారణ్యంలో మావోయిస్టులపై కేంద్ర బలగాలు మూకుమ్మడిగా దాడి చేస్తుండటంతో భారీగా ప్రాణనష్టం జరుగుతోంది. దీంతో చత్తీస్‌గఢ్‌లో రిక్రూట్ అయిన యువతను తెలంగాణలోకి పంపిస్తున్నారు. ఈ క్రమంలో తెలంగాణ పోలీసులు మావోయిస్టుల ఎంట్రీలోనే దాడులు చేసి మట్టుపెడుతున్నారు. ఈ ఏడాది ములుగు జిల్లా సరిహద్దుల్లో నాలుగు ఎన్‌కౌంటర్‌లు చోటు చేసుకోగా, 15మంది మావోయిస్టులు మృతి చెందారు.

ఏప్రిల్ 6వ తేదీన ములుగు జిల్లా వెంక టాపురం సరిహద్దులోని కర్రెగుట్ట వద్ద జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు నేత సాగర్ మృతి చెందారు. జూలై 25వ తేదీన ములుగు జిల్లా తాడ్వాయి మండలం అల్లిగూడెం అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో భూపాలపల్లి జిల్లా బుద్దారం గ్రామానికి చెందిన అశోక్ అలియాస్ విజేందర్ మృతి చెందారు. సెప్టెంబరు 6వ తేదీన ములుగు జిల్లా వెంకటాపురం సరిహద్దులోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఇక డిసెంబరు 1వ తేదీన ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం చెల్పాక- ఐలాపూర్ అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందారు. వీరిలో ఇగోలపు మల్లయ్య అలియాస్ మధు పెద్దపల్లి జిల్లా రాజాపూర్ గ్రామం కాగా, మిగతా ఆరుగురు చత్తీస్‌గడ్‌కు చెందిన వారు. నాలుగు ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు తెలంగాణకు చెందినవారు ఉన్నారు.



మరోవైపు మావోయిస్టులు ఇన్‌ఫార్మర్లపై దృష్టి పెట్టారు. నవంబరు 21న ఇన్‌ఫార్మర్ నెపంతో వాజేడు మండలం పెనుగోలు పంచాయతీ కార్యదర్శి రమేష్, అతడి సోదరుడు అర్జున్‌ను మావోయిస్టులు హతమార్చారు.

అలాగే మావోయిస్టులు అడవుల్లో అమర్చిన మందుపాతరలకు సామాన్యులు బలయ్యారు. జూన్ 3వ తేదీన వాజేడు మండలం కొంగాల అడవుల్లోకి వెళ్లి గిరిజనుడు మావోయిస్టులు అమర్చిన బాంబులు పేలి జగన్నాథపురం గ్రామానికి చెందిన ఇల్లెందుల ఏసు మృతి చెందారు. జూన్ 13వ తేదీన వెంకటాపురం మండలం బెడం గుట్టలకు వెళ్లుతున్న చొక్కాల గ్రామానికి చెందిన డర్ర సునీత మందుపాతరపై కాలు వేయటంతో పేలింది. దీంతో పూర్తిగా కాలు తొలగించాల్సి వచ్చింది. ఇలా గత 11 నెలలుగా ఏజెన్సీ ఉద్రిక్తంగా మారుతోంది.

పీఎల్‌జీఏపై పోలీసుల నజర్

ఎన్‌కౌంటర్‌లో తీవ్రంగా దెబ్బతిన్న మావోయిస్టులు ప్రతీకార చర్యలకు దిగవచ్చుననే సమాచారంతో పోలీసులు అప్రమత్తం అవుతున్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్‌తో పాటు భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్ ఎస్పీలు మావోయిస్టుల పీఎల్‌జీఏ వారోత్సవాల నేపథ్యంలో పోలీసులను అలర్ట్ చేశారు. ఇప్పటికే ప్రజలకు మరింత చేరువయ్యేందుకు ఇటీవల కాలంలో తండాలు, గూడేల్లో విస్తృతంగా పోలీసులు కార్యక్రమాలు చేపడుతున్నారు. అజ్ఞాత మావోయిస్టు కుటుంబసభ్యులకు వైద్య పరీక్షలు, యువతకు క్రీడలు, గూడెంలు, తండాల్లో ఉచిత వైద్య శిబిరాలులాంటివి నిర్వహిస్తున్నారు. చత్తీస్‌గడ్‌కు సమీపంలో ఉన్న గ్రామాలతో పాటు జిల్లా కేంద్రాలపై నిఘా వర్గాలు నజర్ వేసి ఉంచాయి. ఎన్‌కౌంటర్‌తో ఏ క్షణాన ఏం జరుగుతుందో అనే ఉత్కంఠలో సరిహద్దు, ఏజెన్సీ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

పీపుల్స్ గెరిల్లా ఆర్మీకి 24 ఏళ్లు

కొయ్యూరు ఎన్‌కౌంటర్‌కు నేటికి 25 ఏళ్లు. అప్పటి పీపుల్స్‌వార్ అగ్రనేతలు నల్లా ఆదిరెడ్డి, సంతోష్‌రెడ్డి, శీలం నరేష్‌లు ఈ ఎన్‌కౌంటర్‌లో మృతి చెందారు. మొదటి వర్ధంతి రోజే వీరి జ్ఞాపకార్థం 2000 డిసెంబరు 2వ తేదీన పీపుల్స్ గెరిల్లా ఆర్మీ (పీజీఏ)ని పీపుల్స్‌వార్ గ్రూపు ఏర్పాటు చేసింది. అప్పటి నుంచి ఏటా డిసెంబరు 2వ తేదీ నుంచి 8వ తేదీ వరకు పీజీఏ వారోత్సవాలను నిర్వహిస్తూ వచ్చింది. అయితే ప్రభుత్వంతో చర్చల సమయంలో 2004లో హైదరాబాద్‌లోని బేగంపేట వద్ద కొయ్యూరు ఎన్‌కౌంటర్ మృతులు నల్లా ఆదిరెడ్డి, సంతోష్‌రెడ్డి, శీలం నరేష్‌ల జ్ఞాపకార్థం అప్పటి పీపుల్స్‌వార్ నక్సల్స్ భారీ స్థూపాన్ని నిర్మించారు. ఈ క్రమంలో ప్రభుత్వంతో పీపుల్స్‌వార్ నేతల చర్చలు విఫలం కావటంతో దేశంలో మరో అతిపెద్ద నక్సల్ గ్రూపు ఎంసీసీఐ, విప్లవ సమాఖ్య లాంటి సంఘాలను కలిపి 2004 సెప్టెంబరు 21న సీపీఐ (మావోయిస్టు)లో పీపుల్స్‌వార్ విలీనమైంది. పీపుల్స్‌వార్ అప్పటి నుంచి సీపీఐ (మావోయిస్టు) పార్టీగా ఏర్పడింది. దీంతోపాటే పీపుల్స్ గెరిల్లా ఆర్మీ (పీజీఏ)ని కూడా పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పీజీఎల్ఏ)గా మార్చారు. 24ఏళ్లుగా మావోయిస్టు పార్టీ కొయ్యూరు నెత్తుటి జ్ఞాపకాన్ని పీఎల్‌జీఏ వారోత్సవాల్లో స్మరించుకుంటోంది. పీఎల్‌జీఏను బలోపేతం చేయటంతో పాటు ఇటీవల జరుగుతున్న దాడుల వెనుక పీఎల్‌జీఏ కీలకంగా ఉంటోంది. యువతను ఆకట్టుకునేందుకు పీఎల్‌జీఏ రిక్రూట్‌మెంట్‌లను ప్రోత్సహి స్తోంది. డిసెంబరు 2వ తేదీ నుంచి 8వ తేదీ వరకు గ్రామగ్రామాన పీఎల్ జీఏ వారోత్సవాలు జరుపుకోవాలని మావోయిస్టు పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్‌తోపాటు కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్‌లు వేర్వేరుగా పత్రిక ప్రకటనల్లో కోరారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మావోయిస్టు పార్టీ వివిధ ఏరి యా కమిటీలతో పాటు సింగరేణి ఏరియా కమిటీ సైతం పీఎల్‌జీఏ వారోత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిస్తున్నాయి.

మావోయిస్టు పార్టీ ప్రతిష్ఠాత్మకంగా వారోత్సవాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసుకుం టోంది. ప్రజలు, ప్రజాసంఘాలు సభల్లో అమరులను స్మరించుకోవాలని, యువత పీఎల్‌జీఏలోకి రిక్రూట్‌కావాలని కోరటంతో పోలీసులు అప్రమత్త మవుతున్నారు. ఈ క్రమంలో ఐలాపూర్ ఎన్‌కౌంటర్ మావోయిస్టులకు భారీ దెబ్బగా భావిస్తున్నారు.



సంఘటనా స్థలానికి బైక్ మీద వెళ్తున్న ములుగు ఎస్పీ శబరీష్

నెత్తుటి బాకీ?!

(5వ పేజీ తరువాయి)

రోజులుగా భద్రతా బలగాలు అడవులను జల్లెడ పడుతుండగా వాజేడులో ఇద్దరి హత్య సంఘటన తర్వాత కూంబింగ్‌ను ముమ్మరం చేశాయి. ఈ నేపథ్యంలో ఒకేచోట పది మందికిపైగా మావోయిస్టులు సమావేశం కావడం, పోలీసులకు పక్కా సమాచారం అందడంతో భారీ నష్టం జరిగింది.

టార్గెట్ కోసమేనా?

ఇన్‌ఫార్మర్లుగా వ్యవహరిస్తూ దళాల సమాచారాన్ని పోలీసులకు చేరవేయడం ద్వారా పార్టీకి తీవ్ర నష్టం కలిగిస్తున్నారనే అభియోగంపై రమేష్, అర్జున్‌ను హతమార్చిన మావోయిస్టులు పీఎల్‌జీఏ వారోత్సవాల వేళ మరెవరినైనా టార్గెట్ చేశారా..? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనను సవాల్‌గా తీసుకున్న పోలీసులు కూంబింగ్‌ను ముమ్మరం చేసినట్లు స్పష్టమవుతున్నప్పటికీ ఒకేచోట రెండు దళాలు కలవడం ఇందుకు బలాన్ని చేకూర్చుతోంది. పోలీసుల గురితప్పితే మావోయిస్టుల చర్యకు ఎవరు బలయ్యేవారోననే చర్చ జోరుగా సాగుతోంది.

ఐదుగురూ యువకులే..

వరుస ఎన్‌కౌంటర్లతో అజ్ఞాత దళాలు తుడిచిపెట్టుకుపోతున్నాయి. కొన్నేళ్లుగా చత్తీస్‌గఢ్ కేంద్రంగా కార్యకలాపాలు సాగుతుండటంతో తెలంగాణలో రిక్రూట్‌మెంట్లు తగ్గిపోయాయి. ఈనేపథ్యంలో కొత్త చేరికలను ప్రోత్సహించి బలాన్ని పెంచుకునేందుకు మావోయిస్టు పార్టీ తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది.

భద్రు, మధు మినహా మిగతా ఐదుగురు పాతికేళ్లలోపు వారు కావడం, వారంతా చత్తీస్‌గఢ్‌కు చెందినవారు కావడం గమనార్హం. ములుగు, ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల అటవీ ప్రాంతంలో వందకుపైగా గొత్తికోయ గూడాలున్నాయి. వీరంతా చత్తీస్‌గడ్, ఒడిశా రాష్ట్రాల నుంచి వలస వచ్చిన వారే. ఈ యువకుల ద్వారా గూడాలకు చెందిన గొత్తికోయ యువతను ఆకర్షించడం ద్వారా దళంలో చేర్చు కునే వ్యూహంలో ఈ రెండు దళాలు ప్రయత్ని స్తున్నట్లు సమాచారం.

పోలీసుల పటిష్ట నిఘా

మావోయిస్టుల వేటలో పోలీసులు ఎప్పటికప్పుడు వ్యూహాలకు పదును పెడుతూనే ఉన్నారు. ఇన్‌ఫార్మర్ల సాయం తీసుకుంటూనే సాంకేతికను సమర్థంగా వాడుతున్నారు. చత్తీస్‌గడ్ సరిహద్దులో అనుమానం వచ్చినప్పుడల్లా డ్రోన్ కెమెరాలను ఎగురవేస్తున్న పోలీసులు ఏటూరునాగారం అభయారణ్యంలో ట్రాప్ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. నీటి తావులు, సంచారానికి అనువుగా ఉండే ప్రాంతాల్లో సీక్రెట్ కెమెరాలను ఏర్పాటుచేసి నక్సలైట్ల కదలికలను ఎప్పటికప్పుడు పసిగడుతున్నట్లు సమాచారం.

చెందిన మావోయిస్టు సభ్యుడు కామేష్‌లు ఎన్‌కౌంటర్‌లో మృతి చెందారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతంలో పోలీసులు 2 ఏకే 47, జీ3 రైఫిల్, 303 రైఫిల్, ఇన్సాస్ రైఫిల్, ఎస్‌బీబీ ఎన్‌గన్‌తో పాటు విప్లవసాహిత్యంతో ఇతర సామగ్రి సంఘటనా స్థలంలో లభ్యమయ్యాయి.

వారోత్సవాల వేళ రెండు దళాలు

ఎన్‌కౌంటర్‌లో నర్సంపేట - ఇల్లందు ఏరియా కార్యదర్శి భద్రు, ఏటూరునాగారం - మహదేవపూర్ ఏరియా కార్యదర్శి మధు మరణించడాన్ని బట్టి ఈరెండు దళాలు చెల్పాక అడవుల్లో కలుసుకున్నట్లు తెలుస్తోంది. ప్రతీ ఏటా జరుపుకునే పీఎల్‌జీఏ వారోత్సవాలలో భాగంగా ఈ రెండు దళాలు ఒకచోట కలుసుకొని కార్యక్రమాన్ని నిర్వహించాలని భావించినట్లు సమాచారం. చత్తీస్‌గఢ్ అడవుల్లో వరుస ఎన్‌కౌంటర్ల నేపథ్యంలో వీరు తెలంగాణలోకి వచ్చారని, భూపాలపల్లి, ములుగు, ఖమ్మం, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం అడవుల్లో వీరు సంచరిస్తున్నారని నిఘా వర్గాలు పసిగట్టాయి. నెల

విషప్రయోగం జరిగిందా ?

మావోయిస్టులపై విషప్రయోగం జరిగిందని పౌరహక్కుల సంఘం అనుమానం వ్యక్తం చేసింది. ఇదే సమయంలో కోవర్టు ఆపరేషన్ ఏదైనా జరిగిందా..? అనే సందేహాలూ వ్యక్తమవుతున్నాయి. వాజేడు హత్యోదంతం తర్వాత పోలీ సులు పలువురు మావోయిస్టు సానుభూతి పరులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. వీరి ద్వారా అనుకున్నంత పని చేయించారా ? అని హక్కుల సంఘం నేతలు అనుమానిస్తున్నారు. శని వారం సాయంత్రం చెల్పాక అటవీ ప్రాంతా నికి పోలీసు వాహనాలు వచ్చాయని స్థానికులు చెబుతున్నారు. మావోయిస్టుల కదలికలను పక్కాగా తెలుసుకున్న బలగాలు ముందే ఇక్కడ మోహరించి అదనుచూసి దాడికి పాల్పడ్డారని తెలుస్తోంది. అయితే ఈ ఏడుగుని వేరేచోట పట్టుకొని కాల్చిచంపారనే మరో వాదన కూడా వినిపిస్తోంది.



ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతంలో చెల్లా చెదురుగా పడి ఉన్న సామగ్రి



ఏటూరునాగారం మండలంలో ముమ్మరంగా తనిఖీ చేస్తున్న పోలీసులు



రాష్ట్రస్థాయికి ఎంపికైన మహిళా కబడ్డీ జట్టుతో జిల్లా కబడ్డీ అసోసియేషన్ బాధ్యులు

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో రాణించాలి

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి) : హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ఈనెల 7వ తేదీ నుంచి 10 వరకు జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించి జిల్లాకు పేరు తీసుకురావాలని జిల్లా విద్యాశాఖాధికారి రవీందర్‌రెడ్డి అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో మానుకోట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి మహిళా కబడ్డీ ఎంపిక పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డీఈవో మాట్లాడుతూ...చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. మానుకోట జిల్లా క్రీడాకారులకు ఎంతో పేరుగాం చారని పేర్కొన్నారు. మహిళలు పురుషులతో సమానంగా అన్నిరంగాల్లో రాణిస్తున్నారని ఎస్సై దీపికారెడ్డి అన్నారు. రాష్ట్రస్థాయికి ఎన్నికైన జట్టుకుడిసెంబరు 2 నుంచి 6 వరకు కురవి మండల కేంద్రంలో కోచింగ్ ఇవ్వనున్నట్లు అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మద్ది వెంకట్‌రెడ్డి, నంద వీరన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ బాధ్యులు చాంప్లానాయక్, తోట ఏకాంబరం, గందసిరి శ్రీనివాస్, అనిల్, అఖిల్, అన్వేష్, ఇమామ్, శ్రీను, యాదగిరి, శశివర్ధన్, పద్మ, శ్రావణి పాల్గొన్నారు.

సుస్థిరాభివృద్ధికి నూతన ఆవిష్కర్తలు విద్యార్థులే

- కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్
- ముగిసిన జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన





సైన్స్‌ఫెయిర్‌లో మాట్లాడుతున్న అలుగుబెల్లి నర్సిరెడ్డి, వైజ్ఞానిక ప్రదర్శనకు హాజరైన విద్యార్థులు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి) : సుస్థిరాభివృద్ధికి నూతన ఆవిష్కర్తలు విద్యార్థులే కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. మహబూబాబాద్‌లోని మోడల్‌స్కూల్లో ఆదివారం డీఈవో రవీందర్‌రెడ్డి అధ్యక్షతన రెండోరోజు జరిగిన జిల్లాస్థాయి సైన్స్‌ఫెయిర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణిత, శాస్త్రీయ విషయాలపై విద్యార్థుల్లో సహజమైన అభిరుచి, సృజనాత్మకతను వెలికితీస్తే నేటి విద్యార్థులే రేపటి భావిశాస్త్రవేత్తలుగా ఎదుగుతారని అన్నారు. శాస్త్రసాంకేతిక పరిజ్ఞానం మానవాళి మనుగడకు ఉపయోగించాల్సిన అవసరాన్ని, శాస్త్రీయ అంశాలను విశ్లేషించే సామార్థ్యాన్ని విద్యార్థుల్లో కల్పించవచ్చన్నారు. విద్యార్థులను ప్రదర్శన కోసం కాకుండా నిరంతరం సమస్యలు వాటి పరిష్కారాలను అన్వేషించే విధంగా శాస్త్రీయ దృక్పథన్ని పెంపొందించాలన్నారు. సైన్స్ వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించడం వల్ల ఇతర విద్యార్థులతో తమ ఆలోచనలు పంచుకోవడంతో పాటు వివిధ రకాల ఎగ్జిబిట్స్‌ను చూడడం ద్వారా వాటి వల్ల కలిగే ప్రయోజనాల గురించి విద్యార్థులు తెలుసుకుంటారన్నారు.

సృజనాత్మకతను వెలికితీసేందుకు సైన్స్‌ఫెయిర్

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

ఈ జిల్లా స్థాయి సైన్స్‌ఫెయిర్‌లు నిర్వహించడంతో విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత, నైపుణ్యాలను వెలికితీసేందుకు అవకాశం ఉంటుందని ముఖ్యఅతిథిగా హాజరైన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. దీని ద్వారా వీరితో పాటు మరికొంతమంది విద్యార్థులు సైన్స్‌పై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో మాట్లాడుతూ పర్యావరణ రహిత ఎగ్జిబిట్స్‌ను ప్రదర్శించడం ద్వారా వాతావరణ కాలుష్యాన్ని నివారించడంతో పాటు విద్యార్థుల్లో సైన్స్‌పట్ల అవగాహన పెరగడంతో పాటు శాస్త్రవేత్తలుగా ఎదిగేందుకు దోహదపడుతాయన్నారు.

జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనలో 250 పాఠశాలలు పాల్గొనగా సీనియర్ విభాగంలో 7, జూనియర్ విభాగంలో 7 ఎగ్జిబిట్లు రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు జిల్లా సైన్స్ అధికారి అప్పారావు తెలిపారు. జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌లో ప్రదర్శించిన ఎగ్జిబిట్లను జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలల నుంచి సుమారు 10 వేల మంది విద్యార్థులు తిలకించినట్లు డీఈవో రవీందర్‌రెడ్డి తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులకు భోజన సదుపాయాలతో పాటు వైద్య సిబ్బంది, పోలీస్‌లను అందుబాటులో ఉంచారు. ఏసీజీఈ మందుల శ్రీరాములు, ఎంఈవోలు, గెజిటెడ్ హెచ్ఎం అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు లచ్చిరాం, సంకా బద్రినారాయణ, బానోత్ శంకర్, ఆంగోతు రాందాస్, డాక్టర్ గురునాథరావు పాల్గొన్నారు.

'వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలి'

నెహ్రూసెంటర్, డిసెంబర్ 1 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న వార్డెన్ అనితపై చర్యలు తీసుకోవాలని ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసునాయక్, జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్‌నాయక్ డిమాండ్ చేశారు. గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలను ఎల్‌హెచ్‌పీఎస్ బృందం ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన ఆశ్రమ పాఠశాలలో రాత్రివేళ హాస్టల్ వార్డెన్ అందుబాటులో ఉండడం లేదని ఆరోపించారు. ఆశ్రమ పాఠశాలలో కుక్కలు, పందులు స్వైరవిహారం చేస్తున్నాయని, పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. హాస్టల్‌లో విద్యార్థులకు అందించాల్సిన మెనూ పాటించకుండ నిర్లక్ష్యం వహిస్తున్నారని చెప్పారు. వార్డెన్ సమయ పాలన పాటించకపోవడంతో విద్యార్థినులకు భద్రత కరువైందని ఆరోపించారు. హాస్టల్లో సీసీ కెమెరాలను పనిచేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వసతి గృహంలో వార్డెన్ భర్త అజమాయిషీ చేస్తూ తిరుగుతున్నారని, అతన్ని హాస్టల్లోకి రాకుండ చర్యలు తీసుకోవాలన్నారు.

గ్యాస్‌వాడకంలో జాగ్రత్తలు తప్పనిసరి

- పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారి ప్రేమ్‌కుమార్



వంటల పోటీల్లో ప్రథమ బహుమతి పొందిన మానసకు రూ.5 వేల నగదు అందజేస్తున్న ప్రేమ్‌కుమార్

మహబూబాబాద్ టౌన్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి) : వంటచేసే సమయంలో గ్యాస్ వాడకంలో మహిళలు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని పౌరసరఫరాల శాఖజిల్లా అధికారి (డీసీఎస్‌వో) ప్రేమ్‌కుమార్ సూచించారు. మహబూబాబాద్‌లోని ఆయిల్ మార్కెటింగ్ కంపెనీ ఓఎంసీ ఆధ్వర్యంలో స్థానిక హెచ్‌పీ గ్యాస్ నేతృత్వంలో ఆదివారం మహిళలకు వంటల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అదేళ్లకు ఒక్కసారి గ్యాస్ పైపును మార్చాలని సూచించారు. వంటలు చేసే సమయంలో అప్రాన్ వాడాలని చెప్పారు. గ్యాస్ వినియోగంపై మహిళలకు అవగాహన కల్పించేందుకు వంటల పోటీలను నిర్వహించినట్లు చెప్పారు. ఈ పోటీల్లో 30 మంది మహిళలు పాల్గొనగా ప్రథమ బహుమతిగా రూ.5వేల నగదును మానస, ద్వితీయ బహుమతిగా రూ.3 వేల నగదును భాగ్యలక్ష్మి, తృతీయ బహుమతిగా రూ.2 వేల నగదును సుశీల, నాలుగు, ఐదో బహుమతులు శిరీష, సౌగంధి రూ.వెయ్యి రూపాయల చొప్పున బహుమతులు అందజేశారు. పోటీల్లో పాల్గొన్న ప్రతీ మహిళకు ప్రోత్సాహక బహుమతి అందించారు. న్యాయనిర్ణేతలుగా ఉపాధ్యాయులు గీత, భవాని వ్యవహరించారు. హెచ్‌పీ గ్యాస్ డీలర్ సురేష్‌బాబు, మేనేజర్ బోనగిరి ప్రసాద్, సేల్స్ ఆఫీసర్‌లు పవన్, నరేష్, బొడ్డుపల్లి ఉపేంద్రం, ఫరీద్, పాలబిందెల మల్లయ్య, నాళ్ల లక్ష్మీనర్సింహారావు పాల్గొన్నారు.

సికింద్రాబాద్ సింహగర్జనకు తరలిన మాలలు



హైదరాబాద్‌కు తరలి వెళ్తున్న మాలమహానాడు నేతలు

మహబూబాబాద్ టౌన్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి) : సికింద్రాబాద్‌పరేడ్‌గ్రౌండ్స్‌లో జాతీయ మాల మహానాడు (జేఎంఎం) ఆధ్వర్యంలో నిర్వహించిన సింహగర్జనకు జిల్లా వ్యాప్తంగా మాలలు పెద్దఎత్తున తరలిపోయారు. వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ అక్టోబరు 25 జాతీయ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ నేతృత్వంలో భద్రాచలంలో ప్రారంభమైన పాదయాత్ర 1000 కిలో మీటర్లు కొనసాగి నవంబరు 30న హైదరాబాద్‌లో ముగిసింది. ఈ సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో ఆదివారం నిర్వహించిన మాలల సింగహగర్జనకు జిల్లా నలుమూలల నుంచి భారీగా తరలిపోయారు. పాదయాత్ర రథసారధి పిల్లి సుధాకర్ మహబూబాబాద్ జిల్లా వాసి కావడంతో ఇక్కడి నుంచి భారీగా తరలించాలని జాతీయ మాలమహానాడు ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రత్యేక వాహనాల్లో పెద్ద ఎత్తున తరలించారు. జిల్లా కేంద్రం నుంచి రైళ్లు, ప్రైవేట్ వాహనాల్లో తరలి పోగా జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాల నుంచి వాహనాల్లో మాలలు తరలిపోయారు.

మంత్రి సీతక్కకు రుణపడి ఉంటాం : కాంగ్రెస్



సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు సీతక్క, దామోదర రాజనర్సింహ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలు

కొత్తగూడ, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి) : కొత్తగూడ, గంగారం మండలాల అభివృద్ధే ధ్యేయంగా ప్రత్యేక నిధులు కేటాయిస్తున్న మంత్రి సీతక్కకు ఇరు మండలాల ప్రజలు రుణపడి ఉంటామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య పేర్కొన్నారు. మంత్రి సీతక్క చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే కొందరు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. కొత్తగూడలో 30పడకల ఆస్పత్రికి రూ. 13.50కోట్లు కేటాయించిన సీఎం రేవంత్‌రెడ్డి, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, పంచాయతీరాజ్ శాఖమంత్రి సీతక్క చిత్రపటాలకు కొత్తగూడలోని ప్రధాన కూడలిలో కాంగ్రెస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో సారయ్య మాట్లాడుతూ కొత్తగూడలో 30 పడకల ఆస్పత్రికి రూ.13.50 కోట్లను మంజూరు చేసినందుకు సీఎంతో పాటు, మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. కొత్తగూడ, గంగారం మండలాలలకు అధిక సంఖ్యలో ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చేందుకు మంత్రి సీతక్క కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కొత్తగూడలో కమ్యూనిటీ హాలు నిర్మాణానికి రూ.50 లక్షలు సీతక్క మంజూరు చేశారన్నారు. కొత్తగూడలో త్వరలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చల్లా నారాయణరెడ్డి, డీసీసీ జనరల్ సెక్రటరీ బానోత్ రూప్‌సింగ్, మాజీ జడ్పీటీసీలు పుల్సం పుష్పలత శ్రీనివాస్, ఈసం రమ, మాజీ ఎంపీపీలు బానోత్ విజయరూప్‌సింగ్, సువర్ణపాక సరోజన జగ్గారావు, జిల్లా నాయకుడు లావణ్య వెంకన్న, గంగారం మండల అధ్యక్షుడు జాడీ వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపీపీ కాడబోయిన జంపయ్య, మాజీ సర్పంచ్‌లు మల్లెల రణధీర్, ఇర్ప రాజేశ్వర్, ఈసం స్వామి, ఎంపీటీసీ హలావత్ సాలూకి సురేష్, ఏఎంసీ డైరెక్టర్ బొల్లు రమేష్, నాయకులు పాల్గొన్నారు.



మానుకోట పట్టణంలో టూవీలర్ మెకానిక్ యూనియన్ జిల్లా కమిటీ బాధ్యులు

టూ వీలర్ మెకానిక్ యూనియన్ జిల్లా కమిటీ ఎన్నిక

మహబూబాబాద్ టౌన్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి) : టూవీలర్ మెకానిక్ యూనియన్ జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. మహబూబాబాద్‌లో ఆదివారం సంఘ సభ్యులంతా సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా మండ విక్రమ్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా వెన్ను అనిల్‌కుమార్, సమ్మెట వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా సముద్రాల మధు, కోశాధికారిగా వెన్ను శివశంకర్‌ను ఎన్నుకున్నారు. తమ నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి జిల్లా కమిటీ నూతన బాధ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

సీఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 1 (ఆంధ్రజ్యోతి) : రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేసినందుకు గాను మహబూబాబాద్ మండలం అమనగల్‌లో ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకి గ్రామ రైతులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రైతులు పూజారి వెంకన్న, పుల్లయ్య, తోట వెంకన్నలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు. గతంలో తీసుకున్న రుణాలను విడతలవారీగా మాఫీ చేయడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నరేష్, వెంకటమ్మ, లక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

'పేదలను ఆదుకోవడంలోనే ఆత్మసంతృప్తి'

మహబూబాబాద్ టౌన్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి) : నిరుపేదలను ఆదుకోవడంలో ఆత్మసంతృప్తి ఉంటుందని గ్లోబల్ పీస్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య బాలునాయక్ అన్నారు. మహబూబాబాద్‌లోని సీపీఎం కార్యాలయంలో ఆదివారం గ్లోబల్ పీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు బియ్యం, కూరగాయలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగామాట్లాడుతూ మానవతమూర్తి మదర్‌థెరిస్సా చెప్పిన విధంగా మానవసేవే మాధవసేవగా భావించి ప్రార్థించే పెదాలకన్న సాయం చేసే చేతులుమిన్నా అనే నినాదంతో పేదలకు సాయం చేస్తున్నట్లు చెప్పారు. బిక్షపతి, వేణుగోపాల్, సురేందర్‌నాయక్, నవీన్‌రెడ్డి, బషీరుద్దీన్, స్వర్ణలత, భరత్‌నాయక్ పాల్గొన్నారు.

'బోనస్' సంబురం

(5వ పేజీ తరువాయి)

అవుతుండగా బోనస్ మాత్రం మూడు, నాలుగు రోజుల తర్వాత రైతుల ఖాతాల్లో జమ అవుతున్నట్లు కొంతమంది రైతులు చెబుతున్నారు.

కొందరికి రూ.లక్షకు పైగా బోనస్ లాభమే..

జిల్లాలో క్వింటాళ్ల కొద్దీ ధాన్యం కొంత మంది బడా రైతులు పండించారు. ప్రభుత్వ మద్దతు ధరకు అమ్ముకుంటుండడంతో క్వింటాకు రూ.500 బోనస్‌గా అందుతున్నాయి. పెద్దవంగర మండలం చిట్యాల గ్రామానికి చెందిన రావుల వెంకటరంగారెడ్డి 516 క్వింటాళ్ల ధాన్యం తీసుకురాగా, దానికి రూ.11.97 లక్షల నగదు వచ్చింది. రూ.500 బోనస్ చొప్పున రూ.2.58 లక్షలు లభించింది. దంతాలపల్లి మండలం రేపోని గ్రామానికి చెందిన సాద మల్లయ్యకు బోనస్‌గా రూ.1.30 లక్షలు వచ్చాయి. మహబూబాబాద్ మండలం ఈదులపూసపల్లికి చెందిన వెన్నం గోవర్ధన్‌రెడ్డికి బోనస్‌గా రూ.1.28 లక్షలు వచ్చాయి. గూడూరు మండలం అయోధ్య పురం గ్రామానికి చెందిన పోతుల జనార్ధన్‌రెడ్డికి బోనస్‌గా రూ.1.25 లక్షలు, ఇనుగుర్తి మండలం చిన్ననాగారంకు చెందిన వెల్పుల ఐలమ్మకు బోనస్‌గా రూ. 1.32 లక్షలు, గూడూరు మండలం అయోధ్యపురంకు చెందిన ముత్యం నారాయణకు బోనస్‌గా రూ.1.23 లక్షలు వచ్చాయి. నెల్లికుదురు మండలం రామన్నగూడెంకు చెందిన పిర్నాక సుధాకర్‌కు రూ.94 వేల బోనస్ వచ్చింది. జిల్లాలో ఇంకా అనేక మంది బడా రైతులు కొనుగోలు కేంద్రాల్లో అమ్మకానికి సిద్ధంగా ఉన్నారు.

'కార్మిక హక్కుల కోసం పోరాడాలి'

మరిపెడ రూరల్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి) : కార్మిక చట్టంలో కార్మికులకు రావాల్సిన హక్కుల కోసం పోరాడాలని బీసీ డబ్ల్యూ-సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కొండ ఉప్పలయ్య అన్నారు. ఆదివారం మండలంలోని బుర్హాన్‌పురంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల శ్రమ నుంచి ప్రభుత్వానికి చెల్లించిన పన్నులను (సెస్స్) రూపంలో కార్మికుల సంక్షేమానికి ఖర్చుపెట్టాలని డిమాండ్ చేశారు. 50ఏళ్లు దాటిన భవన నిర్మాణ కార్మికునికి ప్రతీనెల రూ.5 వేలు పెన్షన్ చెల్లించాలని డిమాండ్ చేశారు. సంఘం మండల ఉపాధ్యక్షుడు అమీన్‌సాబ్, ముత్తయ్య, శ్రీనివాస్, సైదులు, ఉప్పలయ్య, నాగరాజు పాల్గొన్నారు.

నర్సింహులపేటలో జోరుగా మట్టిదందా

- గ్రామస్థుల అడ్డగింపుతో మూడు టిప్పర్లు సీజ్



పోలీస్‌స్టేషన్‌లో సీజ్ చేసిన మట్టిలోడుతో ఉన్న టిప్పర్లు

నర్సింహులపేట, డిసెంబరు1 (ఆంధ్రజ్యోతి) : మండలంలో మట్టిమాఫియా జోరు యథేచ్ఛగా కొనసాగుతున్నది. అనుమతులు లేకుండానే అక్రమ దందా మూడుపువ్వులు ఆరు కాయలుగా సాగుతున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. నర్సింహులపేట మండలంలోని పడమటిగూడెం గ్రామంలో అనుమతులు లేకుండా ఓ రైతు భూమిలో ఎక్స్‌కావేటర్‌తో మట్టితవ్వి గుట్టుగా టిప్పర్లతో దంతాలపల్లి సమీపంలోని ఓ వెంచర్‌కు తరలిస్తుండడంతో శనివారం రాత్రి గ్రామంలోని కొందరు యువకులు టిప్పర్లను అడ్డగించి పోలీసులకు సమాచారం అందించగా, ఎస్సై సురేష్ ఘటనా స్థలానికి చేరుకొని మట్టిలోడుతో ఉన్న మూడు టిప్పర్లను అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించి టిప్పర్లను సీజ్ చేశారు. నర్సింహులపేట, కొమ్ములవంచ, పడమటిగూడెం, గ్రామాల పరిధిలో కొందరు ముఠాగా ఏర్పడి ప్రభుత్వ భూములు, గుట్టలను అడ్డాలుగా ఏర్పాటు చేసుకొని మట్టిని అక్రమంగా తరలిస్తూ జేబులు నింపుకుంటున్నట్లు మండల కేంద్రం ప్రజలు ఆరోపిస్తున్నారు.



ఉపాధ్యాయులతో 2002-03 టెన్త్‌బ్యాచ్ పూర్వ విద్యార్థులు

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నర్సింహులపేట, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి) : పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనానికి నర్సింహులపేట వేంకటేశ్వర దేవస్థానం సన్నిధి ఆదివారం వేదికైంది. నర్సింహులపేట హై స్కూల్‌లో 2002-03 సంవత్సరంలో పదో తరగతి విద్యాభ్యాసం చేసిన పూర్వ విద్యార్థులు ఒక్కచోట కలిసి అప్పటి ఉపాధ్యాయులనను ఘనంగా సన్మానించి, చిన్ననాటి మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ రోజంతా గడిపారు. భోజన విరామం తర్వాత ఆటా.. పాటలతో ఆనందంగా గడిపారు. అనంతరం వేంకటేశ్వర దేవస్థానం అభివృదికి రూ.5వేలు విరాళంగా అందజేశారు. బండి రమేష్, నరేష్, నర్సయ్య, శేషు, రమేష్, రవి, రామాచారి, చంద్రశేఖర్, రాకేష్‌రెడ్డి, రాంమూర్తి, యాకూబ్‌రెడ్డి, స్రవంతి, కరుణ, యామిని ఉన్నారు.

'మైనార్టీ కాలనీ సమస్యలు పరిష్కరించాలి'

మరిపెడ, డిసెంబరు1 (ఆంధ్రజ్యోతి) : మునిసిపల్ కేంద్రంలోని మైనార్టీ కాలనీవాసుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని పట్టణ సీపీఎం నేత బాణాల రాజన్న డిమాండ్ చేశారు. మరిపెడలో ఆదివారం ఆయన ఆ పార్టీ పట్టణ కమిటీ బాధ్యులతో కలిసి మైనార్టీ కాలనీ సందర్శించారు. అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై మాట్లాడారు. ఈ కాలనీలో నీటి వసతి లేదు. డ్రైనేజీ కాల్వలు లేవు, సీసీ రోడ్లులేవని మునిసిపల్ అధికారుల నిర్లక్ష్యంపై మండిపడ్డారు. పట్టణ సీపీఎం బాధ్యులు దొంతు సోమన్న, ఎల్లమ్మ, వెంకటేశ్వర్లు, యాకుబ్, మారయ్య, చారి పాల్గొన్నారు.

గుండె పోటుతో సీపీఐ నాయకుడి మృతి

గార్ల డిసెంబర్ 1 (ఆంధ్రజ్యోతి) : సీపీఐ మండల నాయకుడు పల్లా కోటి (45) గుండెపోటులో శనివారం రాత్రి మృతి చెందాడు. సీపీఐ అనుబంధ సంఘమైన ఏఐవైఎఫ్‌లో చురుకైన కార్యకర్తగా పలు ఉద్యమాలు చేపట్టి, పార్టీ అభివృద్ధిలో క్రియాశీలక పాత్రపోషించాడు. కోటి మరణవార్త తెలియగానే సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారధి, సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు కట్టెబోయిన శ్రీనివాస్, మండల కార్యదర్శి జంపాల వెంకన్న, మాజీ సర్పంచ్‌లు బన్సీలాల్, లక్ష్మణ్‌నాయక్, సీపీఎం నాయకులు అలవాల సత్యవతి, కందునూరి శ్రీనివాస్ కోటి భౌతికకాయంపై ఎర్రజెండా కప్పి, నివాళులర్పించారు.

'మల్లేష్, ప్రసాద్ అమరత్వం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు'

కురవి, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి) : సీపీఐ రాష్ట్ర నాయకులు బాల మల్లేష్, పోటు ప్రసాద్ అమరత్వం ప్రజా ఉద్యమాలకు తీరనిలోటు అని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి అన్నారు. కురవిలోని సీపీఐ కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల కార్యదర్శి కర్నం రాజన్న, బుర్ర సమ్మయ్య, బుడమ వెంకన్న, తురక రమేష్, కన్నె వెంకన్న, దూదికట్ల సారయ్య పాల్గొన్నారు.

'పథకాలలో వాటా కేటాయించాలి'

కురవి, డిసెంబరు1 (ఆంధ్రజ్యోతి) : సంక్షేమ పథకాల అమలులో కార్మికులకు వాటా కేటాయించాలని సీఐటీయూ మండల కన్వీనర్ పోతుగంటి మల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కురవిలో ఆదివారం జరిగిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... అసంఘటిత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో కార్మికులకు ప్రత్యేకంగా ఇండ్లు కేటాయించాలన్నారు. ఈ సమావేశంలో రవీందర్, నారాయణ, మురళి, వెంకన్న, రాజు, సైదులు, మంగ్య, భగత్ తదితరులు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాని పరిశీలిస్తున్న ఏఐకేఎంఎస్ నాయకులు

'దొడ్డు రకం వడ్లకు బోనస్ ఇవ్వాలి'

కొత్తగూడ, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి) : సన్నరకంతో పాటు దొడ్డురకానికి బోనస్ ఇవ్వాలని, షరతులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి గుజ్జు దేవేందర్ డిమాండ్ చేశారు. కొత్తగూడలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం ఏఐకేఎంఎస్ నాయకులు ఆదివారం పరిశీలించారు. ఈసందర్భంగా గుజ్జు దేవేందర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో జరుగుతున్న తూకాలలో మోసాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. ధాన్యం అమ్ముకున్న రైతులకు మూడు రోజుల్లో డబ్బులు జమ చేయాలన్నారు. సన్నరకంతో పాటు దొడ్డురకానికి బోనస్ ఇవ్వాలన్నారు. బోనస్ డబ్బులు సకాలంలో చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ మండల ప్రధాన కార్యదర్శి యాదగిరి యుగేందర్, వెంకన్న, ఎన్డీ సబ్ డివిజన్ నాయకుడు శ్రీశైలం, ఇప్తూ ఏరియా కమిటీ కార్యదర్శి రాజమల్లు, రాయుడు రైతులు పాల్గొన్నారు.

మండల స్థాయి వ్యాసరచన పోటీలు

కేసముద్రం, డిసెంబరు1 (ఆంధ్రజ్యోతి) : కేసముద్రం స్టేషన్ జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో ఆదివారం పజాపాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా 'పునరుద్ధరింపదగిన శక్తి వనరులు' అంశంపై మండల స్థాయి వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో పది పాఠశాలల విద్యార్థులు పాల్గొనగా స్థానిక ఉన్నత పాఠశాలకు చెందిన ఎండీ అప్రనిఖత్ మొదటి స్థానం సాధించింది. 2న మహబూబాబాద్‌లో నిర్వహించే జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొంటుందని ఎంఈవో కాలేరు యాదగిరి తెలిపారు. కాంప్లెక్స్ హెచ్‌ఎంలు చీకటి వెంకట్రాంనర్సయ్య పాల్గొన్నారు.

బాల మల్లేష్‌కు నివాళులు

మహబూబాబాద్ టౌన్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి) : గుండెపోటుతో హఠాన్మారణం చెందిన సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి, ప్రజానాయకుడు బాల మల్లేష్‌కు ఆ పార్టీ మానుకోట జిల్లా పక్షాన నివాళులర్పించారు. హైదరాబాద్ ముగ్దుంభవన్‌లో ఆదివారం బాలమల్లేష్ మృతదేహంపై పుష్పగుచ్ఛాలుంచి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారధి మాట్లాడారు. కమ్యూనిస్టు పార్టీ ఉద్యమంలో బాల మల్లేష్ పాత్ర మరువలేనిదని చెప్పారు. ఆయన మృతి కమ్యూనిస్టు ఉద్యమాలకు తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు పెరుగుకుమార్, చింతకుంట్ల వెంకన్న, చొప్పరి శేఖర్, మాలోతు రవీందర్, అనీష్, సీనియర్ జర్నలిస్టు జయసారధిరెడ్డి పాల్గొన్నారు.

● మహబూబాబాద్ వీరభవన్‌లో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాల మల్లేష్ ఫ్లెక్సీ వద్ద ఆ పార్టీ నేతలు నివాళులర్పించారు. బాలమల్లేష్ పోరాటాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజాసమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తామని చెప్పారు. సీపీఐ మునిసిపల్ ఫ్లోర్‌లీడర్ బి.అజయ్‌సారధిరెడ్డి, నాయకులు రేషపల్లి నవీన్, వెలుగు శ్రావణ్, కేదాసు రమేష్, మంద శంకర్, అశోక్, చిదిరాల జ్ఞానేశ్వర్, తండా సతీష్, కొమ్ము యాకన్న, అరుణ్, రమేష్, నరేష్, రాము, వెంకన్న, అబ్బాస్, శ్రీను, యాకూబ్ పాల్గొన్నారు.

కౌండిన్య గోపా ఆధ్వర్యంలో కార్తీక వనభోజనాలు

గూడూరు, డిసెంబర్ 1 (ఆంధ్రజ్యోతి) : కౌండిన్య గోపా పొదుపు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కార్తీక వనభోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. గూడూరు మండలం మట్టేవాడ అటవీప్రాంతంలో కంఠ్ల మహేశ్వరినికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సామూహిక వనభోజన కార్యక్రమాన్ని చేపట్టారు. టీయూడబ్ల్యూజే, ఐజేయూ జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్, కౌండిన్య గోపా పొదుపు సంఘం బాధ్యులు కంకటి ఉప్పలయ్య, ముక్తీశ్వర్, కన్న వెంకటేశ్వర్లు, పొగాకు వెంకటేశ్వర్లు, బిక్కి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



గంగారం రహదారిపై బోల్తాపడిన బియ్యం లారీ

రోడ్డుపై బియ్యం లారీ బోల్తా

గంగారం, డిసెంబరు 1 : సీఎంఆర్ బియ్యం లోడ్‌తో వెళ్లున్న లారీ గంగారం ప్రధాన రహదారిపై ఆదివారం బోల్తా పడింది. జగిత్యాల జిల్లా నుంచి సీఎంఆర్ బియ్యం తొమ్మిది టన్నులు లోడుతో వస్తున్న లారీ టీజీ 12 టీ 0434 నెంబరు కలిగిన లారీ గంగారం మీదుగా భద్రాది కొత్తగూడెం జిల్లా అశ్వాపురం సివిల్ సప్లయ్ కార్యాలయానికి తరలిస్తున్నారు. ఈ క్రమంలో గంగారం మార్గలో మేడిగడ్డ మూలమలుపు వద్ద కేబుల్ వైర్ల నిర్మాణం కోసం తవ్విన గాడిలో దిగబడి బోల్లాపడింది. విషయం తెల్సుకున్న సివిల్‌సప్లయ్ అధికారులు ఘటనా స్థలం చేరుకుని బియ్యం ఎవరూ దొంగిలించకుండా సెక్యూరిటీ ఏర్పాటు చేశారు. ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు.

ప్రజాపాలనపై కళాజాత

నెల్లికుదురు, డిసెంబర్ 1 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా మండలంలోని రత్తిరాంతండా, నైనాల, పార్వతమ్మగూడెంలో సాంస్కృతిక సారథి కళాబృందం ఆధ్వర్యంలో ఆదివారం కళాజాత నిర్వహించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలపై ఆటపాటలతో గ్రామస్థులకు అవగాహన కల్పించారు. సాంస్కృతిక సారథి కళాకారులు గిద్దె రాంనర్సయ్య, బక్కి యాదయ్య, గౌరారపు యుగేందర్, చారు వెంకటేష్, ఉప్పరి సురేష్, బోడ పరమేష్, పందుల బుచ్చయ్య, కళాకారులు పాల్గొన్నారు.